TITLE CODE: APTEL16281

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ

సంపుటి : 01 | సంచిక : 120 | ఎడిటర్ : ఎం. రమేష్ | ఆదివారం, మార్చి 31, 2024 | పేజీ... 5.00/-

# జగన్ దుర్మార్గ పాలనకు అంతం పలకాలి





పిఠాపురం,మార్చి30(పీపుల్స్ మోటివేషన్) :

జగన్ దుర్మార్గమైన పాలనను అంతం చేయడానికే తెదేపా, భాజపా, జనసేన కలిశాయని పవన్ కల్యాణ్ అన్నారు. తాను పోటీ చేస్తున్న పిఠాపురం నియోజకవర్గం నుంచి శనివారం జనసేనాని ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. తన కోసం సీటు త్యాగం చేసిన తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి వర్మకు ధన్యవాదాలు తెలిపారు. పిఠాపురం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా మీరంతా నాతో కలసి నడవండని పిలుపునిచ్చారు. ఇక్కడి నుంచి పోటీ చేస్తానని కలలో కూడా అనుకోలేదు. అధికారంలోకి రాగానే ఆసుపత్రులన్నీ బాగు చేస్తాం. నా సన్నిహితులతో మాట్లాడి పిఠాపురంలో మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి పెట్టిస్తా. ఓడినా దశాబ్దం నుంచి ఒంటరి పోరాటం చేస్తున్నా. పిఠాపురంలో ఇల్లు కట్టుకుంటా. అన్ని మతాలు, విశిష్టత కలిగిన నేల ఇది. నన్ను ఓడించడానికి చిత్తూరు జిల్లా నుంచి మిథున్‌రెడ్డి వచ్చారు.

- అందుకే కలసికట్టుగా పోటీ చేస్తున్నాం
- పిఠాపురంలో ఆదరిస్తే అభివృద్ధికి బాటలు వేస్తా
- ప్రజలు తనతో కలసి నడవాలని పిలుపు
- పిఠాపురం సభలో పవన్ కళ్యాణ్ పిలుపు
- భారీగా తరలివచ్చిన ప్రజలు

2

## అట్టహాసంగా భారతరత్న పురస్కారాలు

- పివికి భారతరత్నను అందుకున్న కుమారుడు
- నేడు అద్వానీకి ఇంటికి వెళ్లి అందచేయనున్న రాష్ట్రపతి

2



## విలేఖరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ.. ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా..? బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా..? అయితే రండి... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

పీపుల్స్ మోటివేషన్ తెలుగు దినపత్రికలో

నియోజకవర్గ ఇంచార్జ్‌లు
మండల రిపోర్టర్‌లు కావలెను..

సంప్ర : 80086 22746

## ప్రజలు జగన్ బెండ్ తీయడం ఖాయం

- అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ వేస్తా
- శ్రీకాకళహస్తి ప్రజాగళం సభలో చంద్రబాబు

5



## ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ సొసైటీ

10th / INTER-ALL GROUPS (EM/TM)

అర్హులు :
గ్రామ వాలంటీర్లు / ఆశా వర్కర్లు
డ్రైవింగ్ లైసెన్స్ / అంగన్‌వాడి జాబ్స్

అన్ని ప్రభుత్వ ఉద్యోగాలు సాధించుటకు అర్హత కలదు.

- రెగ్యులర్ 10వ తరగతిలో 11 పేపర్లు పరీక్ష రాయాలి.
- కానీ ఓపెన్‌లో 5 పేపర్లు మాత్రమే పరీక్ష రాయాలి.
- రెగ్యులర్ 10వ తరగతిలో సమానమైన మరియు ఆంధ్రప్రదేశ్ ఓపెన్ సొసైటీ (గవర్నమెంట్) వారు అందిస్తున్న ఈ సర్టిఫికేట్ అన్ని ప్రభుత్వ ఉద్యోగాలకు అర్హులు.
- ఈ సర్టిఫికేట్ అన్ని ప్రభుత్వ ఉద్యోగాలకు, ప్రమోషన్‌లకు మరియు ఇంటర్‌మీడియట్ చేరుటకు ఉపయోగపడును.
- సిలబస్ తక్కువ మరియు పాస్ కావడం సులభం.
- ఇంటర్ రెండు సంవత్సరాలు ఒకే సంవత్సరంలో ఖచ్చితంగా పాస్ అయ్యే అద్భుత అవకాశం.

### DEGREE & P.G. DISTANCE EDUCATION

విద్యార్థులకు డైరెక్టుగా డిగ్రీ చదివే అవకాశం మరియు డిగ్రీ అయిన విద్యార్థులకు పి.జి. చేసుకొనుటకు అవకాశం.
ఈ సదవకాశాన్ని విద్యార్థులు / గవర్నమెంటు మరియు ప్రైవేటు ఉద్యోగస్తులు సద్వినియోగం చేసుకోవచ్చు.

| GROUP | COURSE | MEDIUM |
|---|---|---|
| BA | ALL GROUP | T/M |
| B.COM | GENERAL COMUTER | TM/EM |
| BBA | Bacherlor of Business Administration | |

| COURSE | MIDIUM |
|---|---|
| B.LISC | E/M |
| M.LISC | E/M |

| COURSE | MIDIUM |
|---|---|
| MBA | E/M |
| MCA | E/M |

| GROUP | COURSE | MEDIUM |
|---|---|---|
| MA | MHRM | E/M |
| | ENGLISH | E/M |
| | TELUGU | - |
| | HINDI | - |
| | HISTORY | T/M |
| | ECONOMICS | T/M |
| | POLITICAL SCIENCE | T/M |
| | SOCIOLOGY | T/M |
| | SANKRIT | - |
| M.Com | Banking Accountancy | E/M |
| MSW | Master of Social Work | E/M |

- MA : JOURNALISM AND MASS COMMUNICATION
- DIPLOMA IN FOOD PRODUCTION (EM)
- CERTIFICATE COURSE IN HIV COUNSELLING
- CERTIFICATE COURSE IN HOTEL & HOSPITAL HOUSE KEEPING

FOR DETAILS : 77991 46971



## దిగ్విజయంగా మేమంతా సిద్ధం యాత్ర

- నాలుగోరోజు కర్నూలు జిల్లాలో పర్యటన
- ప్రజలతో నేరుగా ముచ్చటించిన సిఎం జగన్
- పెన్నవ్వు ఎక్కడా లేని విధంగా ఇస్తున్నామని వెల్లడి

6

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation



# జగన్ దుర్మార్గ పాలనకు అంతం పలకాలి










- అందుకే కలసికట్టుగా పోటీ చేస్తున్నాం
- పిఠాపురంలో ఆదరిస్తే అభివృద్ధికి బాటలు వేస్తా
- ప్రజలు తనతో కలసి నడవాలని పిలుపు
- పిఠాపురం సభలో పవన్ కళ్యాణ్ పిలుపు
- భారీగా తరలివచ్చిన ప్రజలు

**పిఠాపురం, మార్చి30 (పీపుల్స్ మోటివేషన్) :**

జగన్ దుర్మార్గమైన పాలనను అంతం చేయడానికే తెదేపా, భాజపా, జనసేన కలిశాయని పవన్ కల్యాణ్ అన్నారు. తాను పోటీ చేస్తున్న పిఠాపురం నియోజకవర్గం నుంచి శనివారం జనసేనాని ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. తన కోసం సీటు త్యాగం చేసిన తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి వర్మకు ధన్యవాదాలు తెలిపారు. పిఠాపురం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా మీరంతా నాతో కలసి నడవండని పిలుపునిచ్చారు. ఇక్కడి నుంచి పోటీ చేస్తానని కలలో కూడా అనుకోలేదు. అధికారంలోకి రాగానే ఆసుపత్రులన్నీ బాగు చేస్తాం. నా సన్నిహితులతో మాట్లాడి పిఠాపురంలో మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి పెట్టిస్తా. ఓడినా దశాబ్దం నుంచి ఒంటరి పోరాటం చేస్తున్నా. పిఠాపురంలో ఇల్లు కట్టుకుంటా. అన్ని మతాలు, విశిష్టత కలిగిన నేల ఇది. నన్ను ఓడించడానికి చిత్తూరు జిల్లా నుంచి మిథున్‌రెడ్డి వచ్చారు. మండలానికి ఓ నాయకుడిని పెట్టారు. రూ.వందల కోట్లు ఖర్చు పెట్టేందుకు సిద్ధమయ్యారు. వైకాపా వ్యతిరేక ఓటు చీలనివ్వకూడదనే కూటమిగా వచ్చాం. కూటమి కావాలో.. వైకాపా కావాలో.. ఆలోచించుకోండి అన్నారు. మద్యం ఆదాయంలో రోజుకు రూ.24 కోట్లు జగన్‌కే వెళ్తున్నాయని ఆరోపించారు జనసేన అధినేత పవన్ ఎన్నికల ప్రచార యాత్రలో భాగంగా శనివారం పిఠాపురం చేరుకున్నారు. గొల్లప్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలో ఏర్పాటు చేసిన హెలి ప్యాడ్ లో ల్యాండ్ అయ్యారు. పవన్ ను చూసేందుకు జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలి వచ్చారు. పవన్ కు కాకినాడ ఎంపి అభ్యర్థి తంగేళ్ళ ఉదయ్ శ్రీనివాస్,కాకినాడ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి పంతం నానాజీ, మాధురి నాయుడు, డాక్టర్ పిల్లా శ్రీధర్,వర్మ తనయుడు గిరీష్ లు స్వాగతం పలికారు. అనంతరం పవన్ కారులోంచి అభివాదం చేశారు. అనంతరం రోడ్డు మార్గంలో గొల్లప్రోలు నుంచి పి దొంతమూరు గ్రామంలోని మాజీ ఎమ్మెల్యే టిడిపి ఇన్చార్జ్ వర్మ నివాసానికి వెళ్ళారు. ఈ క్రమంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కు ఎన్నికల ప్రచారంలో తొలిరోజే చేదు అనుభవం ఎదురైంది. శ్రీపాద క్షేత్రంలో పవన్ కళ్యాణ్ వారాహి వాహనం పూజలకు అనుమతి లభించలేదు. పురూహూతిక అమ్మవారి ఆలయంలో పవన్ ప్రచార వాహనానికి పూజలు రద్దు చేశారు. నిర్ణీత గడువులోగా ప్రచార వాహనం వారాహికి అనుమతి కోసం దరఖాస్తు చేసుకోలేదని పోలీసుల వాదనగా ఉంది. పవన్ బహిరంగ సభ ఉండటంతో టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు పెద్ద ఎత్తున సభకు తరలివచ్చారు. న్నికల ప్రచార పర్యటనలో భాగంగా మాజీ ఎమ్మెల్యే, నియోజక వర్గ టిడిపి ఇంచార్జ్ వర్మ ఇంటికి వెళ్లి మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. గొల్లప్రోలు నుంచి పి. దొంతమూరు వరకూ జనసైనికులు పవన్ కు ఘన స్వాగతం పలికారు. జనసేన, టిడిపి శ్రేణులతో పవన్ కళ్యాణ్ మాట్లాడారు. టీడీపీ నేత వర్మ కుటుంబ సభ్యులు పవన్ ను సత్కరించారు. ఆయన మాతృమూర్తి అలివేలు మంగ పద్మావతి నుంచి పవన్ కళ్యాణ్ ఆశీర్వాదం తీసుకున్నారు. అదే సమయంలో వర్మని, సుజయ్ కృష్ణ రంగారావుని పవన్ కళ్యాణ్ సత్కరించారు. తొలి విడత ఎన్నికల ప్రచారంలో భాగంగా పవన్ పిఠాపురంలో 5 రోజులు పర్యటించనున్నారు. మార్చి 30 నుంచి ఏప్రిల్ 2 వరకు సొంత నియోజకవర్గం పిఠాపురంలో పవన్ కళ్యాణ్ ప్రచారం చేయాలని నిర్ణయించుకున్నారు. ఏప్రిల్ 3న జనసేన కీలక నేత నాదెండ్ల మనోహర్ పోటీ చేస్తున్న తెనాలిలో పవన్ ప్రచారం చేస్తారు. తొలి విడతలోనే అనకాపల్లి, కాకినాడ రూరల్ లో పవన్ క్యాంపెయిన్ చేయనున్నారు. ఏప్రిల్ 9న మరోసారి పిఠాపురంలో పవన్ ప్రచారం చేయడానికి ప్లాన్ చేశారు.

# అట్టహాసంగా భారతరత్న పురస్కారాలు

- పివికి భారతరత్నను అందుకున్న కుమారుడు
- నేడు అద్వానీకి ఇంటికి వెళ్లి అందచేయనున్న రాష్ట్రపతి




**న్యూఢిల్లీ, మార్చి30 (పీపుల్స్ మోటివేషన్) :**

రాష్ట్రపతి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో దివంతగ ప్రధాని పివి నరసింహా రావుకు భారతరత్న పురస్కారం అందించారు. ఈ ఏడాది పలువురు ప్రముఖులకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న పురస్కారాలను ప్రకటించింది. వారిలో మాజీ ప్రధాని పీవీ నరసింహరావు, బీహార్ మాజీ సీఎం కర్పూరీ ఠాకూర్, ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత ఎం ఎస్ స్వామినాథన్, మాజీ ప్రధాని చౌదరి చరణ్ సింగ్ ఉన్నారు. న్యూఢిల్లోని రాష్ట్రపతి భవన్‌లో ఈ పురస్కారాలను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదగా ప్రదానం చేశారు. ఆ పురస్కారాలను వారి కుటుంబ సభ్యులు అందుకున్నారు. ఆ క్రమంలో పీవీ నరసింహారావుకు ప్రకటించిన భారతరత్న పురస్కారాన్ని ఆయన కుమారుడు పీవీ ప్రభాకరరావు అందుకున్నారు. చరణ్ సింగ్, స్వామినాథన్, కర్పూరీ ఠాకూర్‌ల పురస్కారాలను వారి కుటుంబ సభ్యులు అందుకున్నారు. ఈ భారతరత్న పురస్కార కార్యక్రమానికి ప్రధాని మోడీ, అమిత్‌షాలతో పాటు పలువురు కేంద్ర మంత్రులతోపాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అద్వానీకి పురస్కారం ప్రకటించినా ఆరోగ్యం, వయసు పైబడడంతో ఆయన మాజరు కాలేదు. ఆయనకు ఆదివారం నేరుగా ఇంటికి వెళ్లి రాష్ట్రపతి స్వయంగా పురస్కారం అందిస్తారు. ఈ కార్యక్రమంలో ప్రదాని మోడీ కూడా పాల్గొంటారు. ఆలస్యం అయినా మట్టిలో మాణిక్యం పీవీ నరసింహారావు కు భారతరత్న ఇవ్వడం మంచి పని అని ఆయన మనవడు పీవీ సుభాష్ న్యూఢిల్లీలో పేర్కొన్నారు. భారత ప్రధానిగా దేశం కోసం, ప్రజల కోసం ఆయన చేసిన మంచి సేవలను కేంద్ర ప్రభుత్వం గుర్తించి.. ఆయనకు ఈ పురస్కారాన్ని ప్రకటించిందని తెలిపారు. అయితే కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పీవీ నరసింహారావుకు ఎంత అన్యాయం జరిగిందో అందరికీ తెలిసిందేనని ఆయన చెప్పారు. ప్రధానిగా పీవీ నరసింహారావు చేసిన మంచి పనులను వారి ఖాతాలో వేసుకొని.. చెడు జరిగిందటూ పీవీని అవమానించారని ఆయన ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. అయితే పీవీకి భారతరత్న పురస్కారాన్ని ప్రకటించిన నేపథ్యంలో ప్రధాని మోదీకి ఈ సందర్భంగా సుభాష్ రావు ధన్యవాదాలు తెలిపారు. మా తండ్రి పీవీ నరసింహారావుకు భారతరత్న రావడం చాలా సంతోషంగా ఉందని ఆయన కుమార్తె శారదా దేవి వెల్లడించారు. పీవీకి భారతరత్న ప్రకటించడం పట్ల ఆయన కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.




తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

ఆదివారం | మార్చి | 31 | 2024



# బుగ్గనను ఓడించడమే మన లక్ష్యం
# ప్రతి ఒక్కరు కష్టపడి టీడీపీ ని గెలిపించుకుందాం





- **డోన్ నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఆత్మీయ సమావేశం**
- **అందరం కష్టపడి వచ్చే ఎన్నికల్లో నారా చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రిని చేసుకుందాం : మన్నే సుబ్బారెడ్డి**

**డోన్, మార్చి30 (పీపుల్స్ మోటివేషన్) :**

డోన్ పట్టణంలో తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమావేశం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డోన్ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల జయ సూర్యప్రకాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బిసి జనార్ధన్ రెడ్డి, నంద్యాల పార్లమెంట్ టీడీపీ ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి, నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ గౌడ్, యువ నాయకులు కోట్ల రాఘవేంద్ర రెడ్డి హాజరయ్యారు. ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. ఆత్మీయ సమావేశం ముఖ్య ఉద్దేశ్యం అందరికీ తెలిసిందేనని, రెండున్నర సంవత్సరాల నుండి నాతో కలసి కష్టపడి పని చేసిన తెలుగుదేశంపార్టీ నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. బుగ్గన ను ఓడించాలనే లక్ష్యంతో నెలలో 28రోజులు తెలుగుదేశంపార్టీ కొరకు మనందరం కష్టపడడం జరిగిందని అన్నారు. నా ఎదుగుదలకు కోట్ల కుటుంబంతో పాటు కెయి.ప్రతాప్, బీసీ జనార్ధన్ రెడ్డి, గౌరు వెంకటరెడ్డి సహకరించారని, పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ని కలిసినప్పుడు కార్యకర్తలు ఎవరైతే కష్టపడ్డారో వారికి న్యాయం చేయాలని తెలపడం జరిగిందని, కోట్ల జయ సూర్యప్రకాష్ రెడ్డి కూడా న్యాయం చేస్తానని చెప్పారని అన్నారు. నేను డోన్, ప్యాపిలి, బేతంచేర్ల మూడు పట్టణాలలో పర్యటించినపుడు పేదలకు ఇంటి పట్టా ఇవ్వాలనుకున్నానని , కానీ ఇవ్వలేక పోతున్నందుకు బాధ పడుతున్నా అన్నారు. ఏది ఏమైనా గానీ రానున్న ఎన్నికల్లో బుగ్గన ను ఓడించి, ఎమ్మెల్యే గా మన అభ్యర్థి కోట్ల జయ సూర్యప్రకాష్ రెడ్డి ని, ఎంపీ గా మన పార్లమెంటు అభ్యర్థి బైరెడ్డి శబరి ని గెలిపించుకోని నారా చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రిని చేసుకోవాలని అన్నారు. ఎల్లవేళలా కార్యకర్తలకు మా కుటుంబం అండగా ఉంటుందని అన్నారు. ముఖ్య అతిథులు... ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి వారి స్వగృహం కు, చాటకొండ శ్రీనివాసులు ని మర్యాదపూర్వకంగా వెళ్ళడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ఆర్.ఈ.రాఘవేంద్ర, డోన్ పట్టణ టీడీపీ అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు, రాష్ట్ర తెలుగుదేశంపార్టీ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి గంధం శ్రీనివాసులు, నంద్యాల జిల్లా టీడీపీ బీసీ సెల్ అధ్యక్షులు ప్రజావైద్యశాల బెస్తా మల్లిఖార్జున, యువ నాయకులు ధర్మవరం మన్నే గౌతమ్ రెడ్డి, యువ నాయకులు ధర్మవరం మన్నే భరత్ రెడ్డి, అడ్వకేట్ ఆలా మల్లిఖార్జున రెడ్డి, అడ్వకేట్ మధుసూదన్ గౌడ్, జిల్లా టి.ఎన్.టి.యూ.సి అధ్యక్షులు అజీజ్, నంద్యాల జిల్లా టీడీపీ కార్యదర్శి అబ్బిరెడ్డిపల్లె గోవిందు, ప్యాపిలి మండలం టీడీపీ ప్రధాన కార్యదర్శి సుదర్శన్, ప్యాపిలి పట్టణ టీడీపీ అధ్యక్షులు భూశెట్టి చిన్న సుంకయ్య, బేతంచేర్ల మండలం టీడీపీ ప్రధాన కార్యదర్శి షేక్షావలి చౌదరి, పెద్దపూదేళ్ళ ప్రసాద్ రెడ్డి, అంకిరెడ్డి, నియోజకవర్గ టీడీపీ బీసీ సెల్ అధ్యక్షులు ఎర్రమల నాయుడు, మండలం టీడీపీ ప్రధాన కార్యదర్శి ఎల్ఐసి శ్రీరాములు, తూర్పు లింగారెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు రాముడు, జిల్లా రైతు కమిటీ ఉపాధ్యక్షులు సత్యం, జిల్లా రైతు కమిటీ కార్యదర్శి జలదుర్గం విష్ణు, బిజెపి రమణ, మైనారిటీ అధ్యక్షులు ఆలంకొండ మస్తాన్,పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు చక్రపాణి గౌడ్, నంద్యాల జిల్లా బీసీ కమిటీ నాయకులు మల్లెంపల్లె జయ్యన్న, యాపదిన్నె సర్పంచ్ రామిరెడ్డి, ఉడుములపాడు సర్పంచ్ రామాంజినేయులు, కౌన్సిలర్ రాంమూర్తి, కౌన్సిలర్ మధు, కౌన్సిలర్ రామ గోపాల్, లోకేష్ గౌడ్, బుగ్గనిపల్లె రమేష్, యూనిట్ ఇంచార్జ్ కమలాపురం రమేష్, ఎద్దుపెంట ఈశ్వరయ్య, సుధాకర్ గుప్తా, గండికోట పెద్ద రామాంజినేయులు, ఐటిడిపి హుస్సేన్ పీరా, నియోజకవర్గ రైతు కమిటీ నాయకులు నాగన్న, వేంకటేశ్వర రెడ్డి, జలదుర్గం సలామ్,సింగిల్ విండో డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి, డోన్ మండలం టీడీపీ బిసి సెల్ అధ్యక్షులు రామాంజనేయులు, హనుమంత రెడ్డి,జనసేనా బ్రహ్మం, తెలుగుయువత కమిటీ నాయకులు బోరెడ్డి అభిలాష్ రెడ్డి, పట్టణ తెలుగుయువత ప్రధాన సిటీకేబుల్ కిరణ్, కాంత్ బ్రదర్స్, హ్యుమయూన్, మండల తెలుగుయువత అధ్యక్షులు కాశీ, వీరాంజి, డోన్ పట్టణ టీడీపీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి నీలం ప్రభాకర్, శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి పలు కుటుంబాల చేరిక






**మిడుతూరు, మార్చి 30 (పీపుల్స్ మోటివేషన్):-**

మిడుతూరు మండలం వీపనగండ్ల గ్రామంలోని ఎస్సీ కాలనీలోని పలు కుటుంబాలు శనివారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి నందికొట్కూరు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి సుధీర్ ధార కండువావేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ప్రతి కార్యకర్త వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయానికి కష్టపడి పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామ వైసిపి పార్టీ సీనియర్ నాయకులు చంద్రయ్య రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## రన్ ఫర్ జీసస్ కార్యక్రమం

**నందికొట్కూరు, మార్చి 30 (పీపుల్స్ మోటివేషన్):-**

నందికొట్కూరు పట్టణంలోని సిఎస్ఐ సంఘం ఆధ్వర్యంలో శనివారం రన్ ఫర్ జీసస్ కార్యక్రమం నిర్వహించారు. తదనంతరం పట్టణం పురవీధుల గుండా పాటలు పాడుకుంటూ సువార్తను ప్రకటిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏసుప్రభు మరణించి మూడవ రోజు తిరిగి లేచారని ప్రజలకు తెలియజేసేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని ఏసుక్రీస్తు జీవితం అందరికీ ఆదర్శప్రాయాన్ని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ కాపరి, యువకులు, మహిళలు, సంఘ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## ఉమ్మడి కూటమి అభ్యర్థిని గెలిపించండి



**పత్తికొండ, మార్చి 30 (పీపుల్స్ మోటివేషన్):-**

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి జనసేన బిజెపి పార్టీల ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కేఈ శ్యాంబాబు గెలుపు కోసం ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేయాలని సౌత్ ఇండియా కాపు, తెలగ,బలిజ కన్వీనర్ దాసరి రాము అన్నారు. శనివారం ఆయన పత్తికొండలో పర్యటించిన సందర్భంగా జనసేన నాయకులు ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కర్నూలు జిల్లా జనసేన పార్టీ కార్యక్రమాల నిర్వహణ కమిటీ సభ్యుడు క్రాంతి కుమార్, రమేష్, రవి, సంజీవ, దూదేకొండ ఖాజావలి, ప్రశాంత్ సలీం తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాల ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి కి స్వాగతం పలికిన డోన్ బీజేపీ జనసేన నాయకులు



**డోన్, మార్చి 30 (పీపుల్స్ మోటివేషన్):-**

నంద్యాల పార్లమెంట్ టీడీపి అభ్యర్థి బైరెడ్డి శబరి డోన్ లో జరిగిన నాయకుల ఆత్మీయ సమావేశం కు విచ్చేసిన సందర్భంగా డోన్ గాయత్రి ఆలయం వద్ద స్వాగతం పలికి, కూటమి ఎంపీ అభ్యర్థి గా భారీ మెజారిటీ తో గెలిపిస్తాము. అని బీజేపీ నాయకులు చెప్పడం తో ఆనందం వ్యక్తము చేసిన బైరెడ్డి శబరి, వారు మాట్లాడుతూ మూడు పార్టీ ల వారు కలిసి కట్టుగా పనిచేసి డోన్ నియోజకవర్గపు ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి వారి గెలుపు కు, అలాగే నంద్యాల జిల్లా ఎంపి అభ్యర్థి డా. శబరి వారి గెలుపు కు అందరు కలిసి కట్టుగా పనిచేయాలి అన్నారు. ఈ కార్యక్రమం బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్త కాపు హేమసుందర్ రెడ్డి, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి ఆర్మీ రామయ్య, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు రమేష్, జిల్లా కార్యదర్శి వడ్డే మహారాజు, మండలఅధ్యక్షులు దామోదర్ నాయుడు, ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే సీ మద్దిలేటి, నాగార్జున, ఔక్ వెంకటేశ్వర్లు, రాఘవేంద్ర ఆచారి, పోలా వెంకటేశ్వర్లు, జనసేన నాయకులు నియోజకవర్గ కన్వీనర్ గడ్డం బ్రహ్మమ్, గణేష్, మౌలాలీ, మధు, టీడీపీ నాయకులు కొట్టాల పవన్ రెడ్డి, లింగన్న, నాగన్న మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎల్లార్తి శేషావలి స్వామిని దర్శించుకుని టీడీపీ అభ్యర్థి వీరభద్ర గౌడ్




**ఆలూరు, మార్చి 30 (పీపుల్స్ మోటివేషన్):-**

శనివారం ఆలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా వీరభద్ర గౌడ్ ని నియమించినందుకు వీరభద్ర గౌడ్ చంద్రబాబు నాయుడు కి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వీరభద్ర గౌడ్ ఎల్లార్తి శేషావలి స్వామి వారిని దర్శించుకుని అనంతరం బాబు పేదల అభివృద్ధి కోసం ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల గురించి ఎల్లార్తి ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు గిరి మల్లేష్, అలాగే ఎల్లార్తి టిడిపి నాయకులు మరియు ఆలూరు నియోజకవర్గ ఆరు మండలాల టిడిపి సీనియర్ నాయకులు కార్యకర్తలు వివిధ హోదాలో ఉన్న నాయకులు కార్యదర్శులు అందరూ పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ వారాహికి అనుమతి నిరాకరణ

**కాకినాడ, మార్చి30 (పీపుల్స్ మోటివేషన్) :**

కాకినాడలో బహిరంగ సభ పాల్గొనేందుకు వారాహి వాహనంలో వెళ్లాలనుకున్న జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు అధికారులు అనుమతి లభించలేదు. ప్రతి సభలోనూ ఈ వాహనాన్ని వినియోగిస్తున్నారు కాబట్టి.. అదే సెంటిమెంట్‌ని కాకినాడ సభలోనూ రిపీట్ చేయాలని భావించారు. ఆ వాహనంపై ఎక్కి, సభలో ప్రసంగించాలని నిర్ణయించారు. కానీ.. అధికారులు రంగంలోకి దిగి, వారాహి వినియోగానికి పర్మిషన్ ఇవ్వలేదు. తాము వారాహికి అనుమతులు ఇవ్వలేమని, చిన్నపాటి డీసీఎంకి మాత్రమే అనుమతి ఇస్తామని అధికారులు తెలిపారు. ఎందుకని జనసేన నేతలు ప్రశ్నించగా.. అందుకు సరైన సమాధానం ఇవ్వలేదు. తాము ఎట్టి పరిస్థితుల్లోనూ వారాహికి పర్మిషన్ ఇవ్వలేమని చెప్పారు. చివరికి ప్రయోజనం లేదనుకున్న పవన్ కళ్యాణ్.. వారాహిని పక్కన పెట్టేయాల్సి వచ్చింది. హోటల్ నుంచి బహిరంగ సభ వేదిక వద్దకు నేరుగా వెళ్లిపోయారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# ఎన్నికల నిర్వహణలో.. పిఓ, ఏపిఓ ల పాత్ర కీలకం









- ఈవిఎమ్ కనెక్షన్‌లపై అవగాహన అవసరం
- కొత్తగా వచ్చిన నియమాల పై అవగాహన తప్పనిసరి
- జిల్లా కలెక్టర్ డా జి.సృజన

**కర్నూలు, మార్చి 30 (పీపుల్స్ మోటివేషన్):-**

శనివారం స్థానిక ఎమ్ఆర్ సి కన్వెన్షన్ సెంటర్ లో సాధారణ ఎన్నికల-2024 నిర్వహణపై మొదటి సెషన్ లో మంత్రాలయం, ఆలూరు, రెండోవ సెషన్ లో ఎమ్మిగనూరు, పత్తికొండ నియోజకవర్గల పిఓలు, ఏపిఓ లకు జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న సాధారణ ఎన్నికలకు మే 13వ తేదీన పోలింగ్ నిర్వహించనున్నామని, సంబంధిత పోలింగ్ కార్యక్రమంలో ముఖ్య పాత్ర పోషించనున్న పిఓ, ఏపిఓ లకు ఈవిఎమ్ మెషీన్ కనెక్షన్ ఏ విధంగా ఇవ్వాలి, కొత్తగా వచ్చిన నియమాల మీద, ప్రొసీజర్ల మీద పి ఓ, ఎపిఓ లకు హ్యాండ్సన్ ట్రైనింగ్ ఇవ్వడం కోసమే ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. ఎన్నికల్లో విధులు నిర్వహించే జిల్లా ఎన్నికల అధికారి నుండి పోలింగ్ స్టేషన్లో ఉండే పిఓ, ఏపిఓ, ఓపిఓ ల వరకు రాజ్యాంగబద్ధమైన బాధ్యతను నిర్వహిస్తున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే ఈ బాధ్యతను పూర్తి నిబంధనతో, నిజాయితీతో, అవగాహనతో చేయాల్సిన అవసరం ఉంటుందనే విషయం ఇక్కడ హాజరైన అందరికీ తెలిసి ఉండొచ్చునని, కానీ మరలా మీ అందరికీ మీ బాధ్యతను గుర్తు చేయాల్సిన అవసరం జిల్లా ఎన్నికల అధికారిగా నాపై ఉందన్నారు. ప్రతి ఎన్నికను కొత్తగా చేస్తున్నట్లు భావించి ఎన్నికల విధులు నిర్వహించాలని పిఓ, ఎపిఓ లకు కలెక్టర్ సూచించారు. ప్రతి ఎలక్షన్‌కు నియమ నిబంధనలు అప్డేట్ అవుతూనే ఉంటాయని, గతంలో నిర్వహించిన ఎన్నికల విధుల అనుభవం మనకి పనికొస్తుందని, కానీ నియమాలు మారుతున్నాయనే విషయాన్ని మనం అవగాహన చేసుకుని ఎప్పటికప్పుడు వచ్చిన నియమాలను, ఇచ్చిన హ్యాండ్ బుక్స్ ను పూర్తిస్థాయిలో క్షుణ్ణంగా చదువుకోవాల్సిన అవసరం అవగాహన చేసుకోవాల్సిన అవసరం మన మీద ఉంటుందన్నారు. ప్రతి 12 మందికి ఒక టేబుల్ ఏర్పాటు చేసి ఈవిఎమ్ మెషిన్ సెట్ విత్ కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్, వివిప్యాట్ మెషీన్ ఏర్పాటు చేయడం జరిగిందని, వాటితో పాటు ఎన్నికల్లో ఉపయోగించే స్టేషనరీ 17 సి ఫార్మేట్, ప్రిసైడింగ్ ఆఫీసర్ డైరీ, కొత్తగా ఇంట్రడ్యూస్ చేసిన ప్రిసైడింగ్ ఆఫీసర్ రిపోర్ట్, గ్రీన్ పేపర్ సీల్, పింక్ పేపర్ సీల్, అడ్రస్ ట్యాగ్స్, స్పెషల్ ట్యాగ్స్ లాంటివి ఏవైతే ఉంటాయో, అవి ఎలా ఉంటాయనే విషయం మీ అందరికీ తెలియాలి కాబట్టి వాటికి సంబంధించిన డమ్మీ కాపీస్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈవిఎమ్ మెషిన్ ఏ విధంగా కనెక్ట్ చేయాలనే దాని ప్రతి ఒక్కరూ నేర్చుకొనుటకు పాటు ఏదైనా విషయం నేర్పించాలని మొదలుపెట్టినప్పుడు వీలైనంతవరకు వాస్తవిక దృశ్యాల ద్వారా నేర్పించాలనే ఉద్దేశ్యంతోనే ఇంత కష్టపడి ఈ విధంగా ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు.. కర్నూలు జిల్లాలో ఆక్సిలరీ పోలింగ్ కేంద్రాలతో కలిపి 2208 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. పార్లమెంట్, అసెంబ్లీ కి సంబంధించి ఎన్నికలు ఒకేసారి జరుగుతున్నందున ప్రతి పోలింగ్ కేంద్రంలో పార్లమెంట్, అసెంబ్లీకి సంబంధించిన ఎన్నికలు జరుగుతాయని, అందుకుగాను ప్రతి పోలింగ్ కేంద్రానికి కనీసం రెండు సెట్ల ఈవిఎమ్ లు వస్తాయన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి రవాణా, భోజన సదుపాయంతో పాటు అవసరమైన ఫర్నీచర్ ను కూడా పూర్తి స్థాయిలో అందజేయడం జరుగుతుందని, మే 12వ తేదీ సాయంత్రం నాటికి దాన్ని ఆర్గనైజ్ చేసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రంలో ఇచ్చిన సామగ్రిని ఉపయోగించుకొని ఇచ్చిన లేఅవుట్ ప్రకారం ఏర్పాటు చేసుకోవాలని లేకపోతే రూమ్ బట్టి టేబుల్స్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఓటరు ఎపిక్ కార్డు తీసుకురాని పక్షంలో పోస్టర్ లో మెన్షన్ చేసిన 8 ప్రభుత్వ గుర్తింపు కార్డుల ద్వారా ఓటర్ కు ఓటు హక్కు కల్పించాలన్నారు. పోలింగ్ సమయం ముగుస్తున్న 15 నిమిషాల ముందర పోలింగ్ కేంద్రం బయటికి వెళ్లి ఎంతమంది ఉంటే అంతమందికి ఆఖరి వ్యక్తి వరకు ఓటు హక్కు వినియోగించుకునేలా స్లిప్స్ ఇవ్వాలన్నారు. ప్రతి గంటకు పోలింగ్ శాతాన్ని సెక్టార్ ఆఫీసర్ల ద్వారా జిల్లా ఎన్నికల అధికారికి తెలియజేసేందుకు మాత్రమే పిఓలకు మొబైల్ ఫోన్ అనుమతి ఉంటుందన్నారు. గత ఎన్నికల్లో మాక్ పోల్ నిర్వహించిన తరువాత మాక్ పోల్ స్లిప్స్ డబ్బాలో ఉంచేవారని, ఈసారి కొత్తగా బ్లాక్ కవర్ ఇవ్వడం జరిగిందని, మాక్ పోల్ స్లిప్స్ ను కవర్ లో ఉంచి లక్కతో సీల్ వేయాలన్నారు. అదే విధంగా పిఓ డైరీకి అనుబంధంగా పిఓ రిపోర్ట్ కూడా రాయాల్సి ఉంటుందన్నారు. అనంతరం జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, ఆదోని సబ్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ఈవిఎమ్ డెమోన్స్ట్రేషన్, పిఓ డైరీ మీద, కర్నూల్ నగర పాలక సంస్థ కమిషనర్ భార్గవ్ తేజ, పత్తికొండ ఆర్డిఓ రామలక్ష్మి మాక్ పోల్ , ఈవిఎమ్ డెమోన్స్ట్రేషన్ మీద, ఎమ్మిగనూరు రిటర్నింగ్ అధికారి చిరంజీవి డాక్యుమెంటేషన్ ( ఫైలింగ్ ఆఫ్ పిఓ రిపోర్ట్, ఫైలింగ్ ఆఫ్ పిఓ డైరీ), కర్నూల్ ఆర్డీవో శేషి రెడ్డి , మంత్రాలయం రిటర్నింగ్ అధికారి డాక్యుమెంటేషన్ మీద పిఓ, ఏపిఓలకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాణ్యం రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, కర్నూలు రిటర్నింగ్ అధికారి, కర్నూలు నగర పాలక సంస్థ మునిసిపల్ కమిషనర్ భార్గవ్ తేజ, ఆదోని రిటర్నింగ్ అధికారి, సబ్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, కోడుమూరు రిటర్నింగ్ అధికారి, కర్నూలు ఆర్డీఓ శేషి రెడ్డి, పత్తికొండ రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ రామలక్ష్మి, ఎమ్మిగనూరు రిటర్నింగ్ అధికారి చిరంజీవి, ఆలూరు రిటర్నింగ్ అధికారి రాము, మంత్రాలయం రిటర్నింగ్ అధికారి మురళి, పిఓ , ఎపిఓ లు తదితరులు పాల్గొన్నారు.

## దినసరి కూలియే జీవనాధారం...బోల్తా పడ్డ వాహనం కూలీలకు గాయాలు



**ఆలూరు, మార్చి 30 (పీపుల్స్ మోటివేషన్):-**

దినసరి కూలి యే జీవన ఆధారముగా మండల పరిధిలోని హులేబీడు గ్రామ కూలీలు వాహనం ప్రమాదానికి గురైంది. వివరాల్లోకి వెళితే హులేబీడు నుండి నియోజకవర్గ పరిధిలోని చిప్పగిరి మండలం గ్రామాలలోని మిరప పంటను కోయడానికి వెళుతున్న వాహనం టైర్ పేలి ప్రమాదానికి గురైందని స్థానిక ప్రజలు తెలిపారు. కూలి పనులు ముగించుకొని తిరుగు ప్రయాణంలో హత్తిబెలగల్ క్రాస్ నందు ఈ సంఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఐదుగురికి తీవ్ర గాయాలు, 25 మందికి స్వల్ప గాయాలు అయినట్లు తెలిపారు. మేరగైన వైద్యం కోసం చతగత్రాలను ఆదోనికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## సిఇఐఆర్ పోర్టల్ ద్వారా రికవరీ చేసిన మొబైల్ ఫోన్లను బాధితులకు అందజేత

- జిల్లాలో అత్యధికంగా మొబైల్ ఫోన్లను రికవరీ చేసిన కొత్తగూడెం 3టౌన్ కానిస్టేబుల్ ను ప్రశంసించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్





**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 30 (పీపుల్స్ మోటివేషన్):-**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న భాదితులకు సిఇఐఆర్ పోర్టల్ ద్వారా రికవరీ చేసి తిరిగి వారికి అందజేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ తెలియజేశారు. ఈ ఏడాది జనవరి నుండి జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో సిఇఐఆర్ పోర్టల్ ద్వారా మొత్తం 1674 ఫిర్యాదులను అందుకోవడం జరిగింది. ఇందులో 964 మొబైల్స్ ను కనిపెట్టడం జరింగిందని తెలిపారు. కనిపెట్టిన వాటిలో ఇప్పటివరకు 483 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అప్పగించడం జరిగిందని అన్నారు. మొబైల్ పోగొట్టుకున్న బాధితులు వెంటనే పోర్టల్ లో ఆన్లైన్ ద్వారా అడిగిన అన్ని రకాల వివరాలను కచ్చితంగా నమోదు చేసుకుంటే సంబంధిత పోలీస్ స్టేషన్ నుండి తిరిగి వారి మొబైల్ ఫోన్లను ట్రాక్ చేసి కనిపెట్టడం జరుగుతుందని తెలియజేశారు. కావున ఎవరైనా తమ మొబైల్ దొంగిలించబడిన లేదా పోగొట్టుకున్న వెంటనే సిఇఐఆర్ పోర్టల్ ద్వారా తిరిగి వారి మొబైల్ ఫోన్ లను పొందవచ్చునని తెలిపారు. జిల్లాలో కొత్తగూడెం త్రీ టౌన్ మరియు మణుగూరు పోలీస్ స్టేషన్ల పరిధిలో అధికంగా ఈ విధమైన మొబైల్ ఫోన్లను కనిపెట్టి బాధితులకు అందజేయడం జరిగిందని అన్నారు. ఇందులో భాగంగా కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో అధికంగా మొబైల్ ఫోన్లను కనిపెట్టి బాధితులకు తిరిగి అందజేసే విదంగా కృషి చేసిన కానిస్టేబుల్ విష్ణువర్ధన్ ను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్.బి ఇన్స్పెక్టర్ నాగరాజు, ఐటి సెల్ ఇంచార్జి సీఐ నాగరాజు రెడ్డి మరియు ఐటి సెల్ సభ్యులు విజయ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ నూతన కార్యాలయం ప్రారంభోత్సవం

**రంపచోడవరం, మార్చి 30 (పీపుల్స్ మోటివేషన్):-**

రంపచోడవరం నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నూతన కార్యాలయం టిడిపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి మిరియాల శిరీష దేవి చేతుల మీదగా ప్రారంభించారు. అనంతరం స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేసి రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం, దేశంలో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటు చేసే విధంగా ప్రతి ఒక్కరు కష్టపడి పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు కారం సురేష్ ,గంగవరం పార్టీ అధ్యక్షుడు పాము అర్జునుడు,అరకు పార్లమెంట్ కార్యనిర్వహణ కార్యదర్శి సంఘం శ్రీకాంత్ , సీనియర్ నాయకులు గుణతల తాతారావు,మాజీ మండల పార్టీ అధ్యక్షుడు అడబాల బాపిరాజు,రంపచోడవరం ప్రధాన కార్యదర్శి భాను ప్రకాష్,గంగవరం ప్రధాన కార్యదర్శి చవలం బాపిరాజు,రాష్ట్ర మైనార్టీ సెల్ షేక్ సుభాని,సిద్ధ వెంకన్న దొర,పెదకాపు,జనసేన నాయకులు పాపోలు శ్రీను, ఎర్రయ్య,బిజెపి నాయకులు అరకు పార్లమెంట్ కన్వీనర్ బివి భారతి,అసెంబ్లీ కన్వీనర్ బుల్లి కొండలు,జిల్లా ప్రధాన కార్యదర్శి బొజ్జిరెడ్డి,జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి బాబురావు,జిల్లా ఉపాధ్యక్షులు నరమల శ్రీను,మండల ప్రధాన కార్యదర్శి సూర్యచంద్ర, జిల్లా గిరిజన కార్యదర్శి వెంకటేశ్వర్లు,మహిళా ఉపాధ్యక్షురాలు నీలమ్మ, బి.జె.వై.ఎం అధ్యక్షుడు రమేష్ దొర,మహిళా మోర్చా అధ్యక్షురాలు లక్ష్మి,దేవి పట్నం మండల అధ్యక్షులు కారం రామన్న దొర,మరియు కార్యకర్తలు నాయకులు,బూత్ కన్వీనర్లు,సర్పంచులు పాల్గొని పార్టీ విజయం కోసం కృషి చేస్తామని రంపచోడవరంలో ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి మిరియాల శిరీష దేవిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని తెలియ జేశారు.



తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

ఆదివారం | మార్చి | 31 | 2024



# ప్రజలు జగన్ బెండ్ తీయడం ఖాయం















### అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ వేస్తా

### శ్రీకాళహస్తి ప్రజాగళం సభలో చంద్రబాబు

**శ్రీకాళహస్తి, మార్చి30 (పీపుల్స్ మోటివేషన్) :**

ప్రజలు జగన్ బెండ్ తీయడం ఖాయమైందని తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు. తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి ప్రజాగళం సభలో ఆయన ప్రసంగించారు. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా 8 డీఎస్సీలు పెట్టా.. ఐదేళ్ల పాలనలో ఒక్కసారి కూడా డీఎస్సీ వేయలేని పాలన జగన్‌ది అని విమర్శించారు. అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ వేస్తామని చంద్రబాబు ప్రకటించారు. పదవి ఉంటే ఒదిగి పనిచేసిన వ్యక్తి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి అని గుర్తు చేశారు. ప్రజాగళం సభలు జనంతో కళకళలాడు తుంటే.. సిద్ధం సభలు వెలవెలబోతున్నాయి. జగన్ ఓ విధ్వంసకారుడు, అహంకారి, అవినీతిపరుడు. రేణిగుంట విమానాశ్రయాన్ని అంతర్జాతీయ విమానాశ్రయంగా అభివృద్ధి చేశాం. తిరుపతి, చెన్నైలో విమానాశ్రయాలు ఉన్నాయి. నెల్లూరులో కూడా ఓ విమానాశ్రయం నిర్మించాలని భావించా. రేణిగుంటలో ఎన్నో పరిశ్రమలు ఏర్పాటు చేశాం. మనం పరిశ్రమలు తెస్తే వైకాపా నేతలు వాటి నుంచి వసూళ్లు మొదలుపెట్టారు. శ్రీకాళహస్తి, తిరుపతి, కాణిపాకం కలిపి టెంపుల్ టూరిజం ఏర్పాటుకు చర్యలు చేపట్టాం. ఎర్రచందనం స్మగ్లింగ్‌పై ఉక్కుపాదం మోపాం. స్మగ్లర్లకు వైకాపా టికెట్లు ఇచ్చింది. తెదేపా హయాంలో కోతలు లేని కరెంట్ ఇచ్చాం. ఎస్సీ ఎమ్మెల్యేలందరినీ మార్చడం జగన్ మార్క్. తన సామాజిక వర్గానికే డబుల్ ప్రమోషన్ ఇవ్వడం ఆయన మార్క్. ఐదేళ్లుగా గాడితప్పిన పాలనను మేం వచ్చాక సరిచేస్తాం. రాష్ట్రాన్ని వేగంగా అభివృద్ధి పథంలో నడిపిస్తాం. అభివృద్ధి అంటే పేదవాడి ఆదాయం పెరగాలి. మద్య నిషేధం అన్నారు.. దానిపైనే రూ.25వేల కోట్లు అప్పు తెచ్చారు. మా హయాంలో సంక్షేమానికి 19.5శాతం ఖర్చు చేశాం. వైకాపా హయాంలో సంక్షేమానికి 13.5 శాతం ఖర్చు చేశారని విమర్శించారు.



# కోలీవుడ్ నటుడు డేనియల్ బాలాజీ కన్నుమూత

- గుండెపోటుతో అర్ధరాత్రి మరణం
- దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన కోలీవుడ్

**చెన్నై, మార్చి30 (పీపుల్స్ మోటివేషన్) :**

కోలీవుడ్ నటుడు డేనియల్ బాలాజీ (48) కన్నుమూశాడు. శుక్రవారం అర్ధరాత్రి గుండెపోటుతో ఆయన మరణించారని కుటుంబ సభ్యులు ప్రకటించారు. అర్ధరాత్రి ఒక్కసారిగా తీవ్రమైన ఛాతినొప్పి రావడంతో తీవ్ర అస్వస్థతకు గురైన డేనియల్ బాలాజీని వెంటనే చెన్నైలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి కుటుంబ సభ్యులు తరలించారు. కానీ మార్గమధ్యమంలోనే డేనియల్ బాలాజీ మరణించినట్లు అక్కడి వైద్యులు తెలిపారు. ఆయన ఇప్పటికీ వివాహం చేసుకోలేదు. డేనియల్ బాలాజీ ఎక్కువగా విలన్ రోల్స్‌లోనే నటించాడు. సౌత్ ఇండియాలోని అన్ని భాషల్లో సుమారు 50కి పైగా చిత్రాల్లో కనిపించిన డేనియల్.. తెలుగులో సాంబ, ఘర్షణ,చిరుత,టక్ జగదీష్, సాహసం శ్వాసగా సాగిపో వంటి చిత్రాలతో తెలుగువారికి దగ్గరయ్యాడు. కమల్ హాసన్ విడుదల కాని సినిమా 'మరుదనాయగం' సెట్స్‌లో యూనిట్ ప్రొడక్షన్ మేనేజర్‌గా బాలాజీ తన సినీ జీవితాన్ని ప్రారంభించాడు. బాలాజీ మొదటి పాత్ర టెలివిజన్ ధారావాహిక 'చితి' , అక్కడ అతను 'డేనియల్' అనే పాత్రను పోషించాడు. 'పిన్ని' పేరుతో తెలుగులో డబ్ అయిన ఈ సీరియల్ ఇక్కడ కూడా పాపులర్‌గా అయ్యింది. ఈ సీరియల్ హిట్ అయిన తర్వాత, అతని రెండవ ధారావాహిక 'అలైగల్'లో , దర్శకుడు సుందర్ ఐ. విజయన్, 'చితి'లో తన పాత్రను తానే పోషించాడని భావించి అతనికి 'డేనియల్ బాలాజీ' అని పేరు పెట్టారు. డేనియల్ బాలాజీకి తెలుగు మూలాలు ఉన్నాయి. ఆయన తండ్రి చిత్తూరు జిల్లాకు చెందిన వ్యక్తి.. కాగా తల్లి తమిళ్ కుటుంబానికి చెందిన వారు. డైరెక్టర్ కావాలని ఫిలిం మేకింగ్ కోర్సు నేర్చుకున్న డేనియల్ బాలాజీ చివరకు నటుడిగా స్థిరపడ్డాడు. కోలీవుడ్ ప్రముఖ డైరెక్టర్ అయిన గౌతమ్‌మీనన్‌తో డేనియల్ బాలాజీకి మంచి స్నేహం ఉంది. గద్దలకొండ గణేశ్ సినిమాలో సెకండ్ హీరోగా నటించిన అథర్వ మురళితో బంధుత్వం ఉంది. డేనియల్ అమ్మగారి నుంచి అథర్వతో బంధుత్వం ఉంది.ఇకపోతే కుడి చేత్తో చేసిన సాయం ఎడమ చేతికి తెలియకూడదంటారు. కానీ చాలామంది పబ్లిసిటీ చేసుకోవడానికి ఇష్టపడతారు. కొందరు మాత్రమే గుప్తదానాలు చేస్తుంటారు. అలాంటివారిలో నటుడు డేనియల్ ఒకరు. ఆపదలో ఉన్నామంటూ ఎవరైనా చేయి చాచి అడిగితే చాలు క్షణం ఆలోచించకుండా సాయం చేసేవారు. తను కూడబెట్టిన డబ్బునంతా ఓ గుడి కట్టేందుకు ఉపయోగించారు. తనకంటూ పెద్దగా ఆస్తులు వెనకేసుకోలేదు. సినిమాల్లో విలన్‌గా నటించినా నిజ జీవితంలో మాత్రం హీరోగా బతికారు. ఇంకా ఎంతో జీవితం చూడాల్సిన వ్యక్తి శుక్రవారం గుండెపోటుతో కన్నుమూశారు. అతడి మరణం తమిళ చిత్రపరిశ్రమను కుదిపేసింది. నటుడి కెరీర్ విషయానికి వస్తే.. చిట్టి అనే సీరియల్‌తో తన నటప్రస్థానం మొదలైంది. తమిళ, మలయాళ, తెలుగు భాషల్లో అనేక చిత్రాల్లో నటించారు. స్క్రీన్‌పై విలనిజం పండించే ఈయనకు మనసులో ఎప్పుడూ ఓ కోరిక మెదులుతూ ఉండేది. తనకు డైరెక్షన్ అంటే ఇష్టం. ఆ కోరికతోనే ఇండస్ట్రీకి వచ్చాడని అంటుంటారు. 2014లో తమిళంలో ఓ సినిమా తీసేందుకు సిద్ధమయ్యారు. విషయాన్నే ఆయనే స్వయంగా ఓ ఇంటర్వ్యూలో బయటపెట్టారు. 'స్క్రిప్ట్ రెడీ అయింది. దీన్ని డైరెక్ట్ చేయడంతోపాటు ఓ ముఖ్య పాత్రలో నేను నటించాలనుకుంటున్నాను. వీలు కుదిరితే తమిళంతోపాటు కన్నడ భాషలోనూ ఒకేసారి రూపొందించాలని చూస్తున్నాను. ఈ మూవీకి నా స్నేహితుడు ఎమ్ఆర్ గణేశ్ నిర్మాతగా వ్యవహరించనున్నాడు' అని చెప్పారు. ఎందుకోగానీ తర్వాత అది కార్యరూపం దాల్చలేదు. డైరెక్టర్ అవ్వాలన్న కోరిక తీరకుండానే ఆయన ప్రాణాలు విడిచారు. డేనియల్.. సాంబ, ఘర్షణ,చిరుత, టక్ జగదీష్, సాహసం శ్వాసగా సాగిపో వంటి చిత్రాలతో తెలుగువారికీ దగ్గరయ్యాడు.

# మహేశ్వర్ రెడ్డి వ్యాఖ్యలపై కోమటిరెడ్డి ఆగ్రహం

- కాంగ్రెస్‌లో మంత్రి పదవి ఇవ్వనందుకే అంటూ కామెంట్స్

**హైదరాబాద్, మార్చి30 (పీపుల్స్ మోటివేషన్) :**

లోక్‌సభ ఎన్నికల వేళ తెలంగాణలో నేతల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. 8 మంది భాజపా ఎమ్మెల్యేలు తమతో టచ్‌లో ఉన్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఇష్టం వచ్చినట్టుగా మాట్లాడుతున్నారని ఆ పార్టీ శాసనసభాపక్ష నేత మహేశ్వర్‌రెడ్డి ఆక్షేపించారు. అసలు మీ తమ్ముడు మీతో టచ్‌లో ఉన్నారో లేదో తెలుసుకోవాలని మంత్రిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. వెంకట్‌రెడ్డి తో పాటు ఐదుగురు మంత్రులు భాజపా అధిష్ఠానంతో టచ్‌లో ఉన్నారని చెప్పారు. తమ ఎమ్మెల్యేల్లో ఒక్కరిని ముట్టుకున్నా.. 48 గంటల్లో ప్రభుత్వం కూలిపోతుందని వ్యాఖ్యానించారు. మహేశ్వర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్పందించారు. 'మహేశ్వర్‌రెడ్డి నాపై చేసిన వ్యాఖ్యలు సత్యదూరం. తప్పుడు ఆరోపణలు చేయడం ఆయనకే చెల్లింది. మంత్రి పదవి ఇస్తే కాంగ్రెస్‌లో చేరుతానని అడిగారు. మాకే మెజార్టీ ఉంది.. అవసరం లేదని చెప్పా. పార్టీలో చేర్చుకోలేదని మనసులో పెట్టుకొని ఏదేదో మాట్లాడుతున్నారు. కేంద్ర మంత్రులు అమిత్‌షా, గడ్కరీ వద్దకు వెళ్లి ఏదో చెప్పానని అంటున్నారు. మహేశ్వర్‌రెడ్డికి నేను సవాల్ చేస్తున్నా. వారిద్దరిని తీసుకొనిరా.. భాగ్యలక్ష్మి ఆలయం వద్ద ప్రమాణం చేద్దాం' అని ఛాలెంజ్ చేశారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# ఆదాయపు పన్నుశాఖ నోటీసులతో కాంగ్రెస్ ఆగ్రహం

**విపక్ష పార్టీలను అణచివేసే కుట్ర అని చిదంబరం ఆరోపణ**

**న్యూఢిల్లీ, మార్చి30 (పీపుల్స్ మోటివేషన్) :**

లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఆదాయపు పన్ను అంశంలో కాంగ్రెస్ కు వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. 2017-18, 2020-21 మదింపు సంవత్సరాలకు సంబంధించి పెనాల్టీ, వడ్డీ వసూలు పేరిట రూ.1,823 కోట్లు చెల్లించాలంటూ డిమాండ్ నోటీసులు పంపారు. దీంతో నిధులు లేకపోవడంతో మైకోర్టును ఆశ్రయించిన కాంగ్రెస్‌కు ఊరట దక్కలేదు. ఈ క్రమంలో సుప్రీంలో ఐటిశాఖ తీరుపై కేసు వేయాలని కాంగ్రెస్ నిర్ణయించింది. దీనిపై కాంగ్రెస్ సీనియర్ నేత పి.చిదంబరం రాజకీయ పార్టీలను హెచ్చరించారు. ఎన్నికల బాండ్ల ద్వారా భాజపా రూ.8,250 కోట్లు సంపాదించింది. మరోవైపు కాంగ్రెస్ పార్టీపై ఆ ప్రభుత్వం రూ.135 కోట్ల ఫైన్ వేసింది. ఇది రాజకీయ పార్టీలు, ప్రజలకు ఓ హెచ్చరిక. భాజపా అన్ని పార్టీలను నిర్వీర్యం చేయాలని భావిస్తోంది. దాని అజెండా అయిన 'ఒకే దేశం-ఒకే ఎన్నిక' అసలు ఉద్దేశం 'ఒకే దేశం- ఒకే పార్టీ' అని విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పార్టీకి ఐటీ విభాగం నుంచి వరుసగా నోటీసులు వస్తున్నాయి. 2017 నుంచి 2021 మధ్య కాలానికి ఆదాయపు పన్ను(ఐటీ) విభాగం చేపట్టిన పునఃపరిశీలన పక్రియను నిలిపివేయాలంటూ కాంగ్రెస్ దాఖలు చేసిన పిటిషన్లను ఇటీవల దిల్లీ హైకోర్టు కొట్టేసిన విషయం తెలిసిందే. ఆ వెంటనే ఆయా మదింపు సంవత్సరాలకు పెనాల్టీ, వడ్డీ వసూలు నిమిత్తం హస్తం పార్టీకి రూ.1,823 కోట్లు చెల్లించాలంటూ డిమాండ్ నోటీసులు అందాయి. అంతకుముందు 2014-15 నుంచి 2016-17 మధ్య కాలానికి సంబంధించి ఆదాయపు పన్నుశాఖ చేపట్టిన పునఃపరిశీలనను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను కూడా హైకోర్టు తిరస్కరించింది. దీనికి సంబంధించి ఇప్పటికే కాంగ్రెస్ బ్యాంకు ఖాతాల నుంచి రూ.135 కోట్లను ఐటీ విభాగం రికవరీ చేసింది.

# డీఎస్సీని వాయిదా వేసిన ఇసి

**ఎన్నికల ప్రక్రియ ముగిసాకనే నిర్వహణ**

**అమరావతి, మార్చి30 (పీపుల్స్ మోటివేషన్) :**

ఉపాధ్యాయ నియామక పరీక్ష(డీఎస్సీ)ను షెడ్యూల్ ప్రకారం నిర్వహిస్తారా వాయిదా వేస్తారా అనే సందిగ్ధతకు ఈసీ తెరదించింది. ఎన్నికల కోడ్ ముగిసే వరకు టెట్ ఫలితాలు, డీఎస్సీ పరీక్షలు వాయిదా వేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా ఆదేశించారు. హైకోర్టు ఆదేశాల మేరకు ఇప్పటికే డీఎస్సీ షెడ్యూల్‌ను మార్చిన పాఠశాల విద్యాశాఖ అధికారులు.. మార్చి 30 నుంచి ఏప్రిల్ 30 వరకు నిర్వహిస్తామని ఇటీవల ప్రకటించారు. పరీక్ష కేంద్రాల ఎంపికకు ఈ నెల 20 నుంచి ఐచ్ఛికాలు నమోదు చేసుకోవాలని, 25 నుంచి హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. కానీ, ఇంతవరకు వెబ్‌సైట్‌లో పరీక్ష కేంద్రాల ఎంపికకే అవకాశం ఇవ్వలేదు. ఈ నేపథ్యంలో శనివారం సీఈవో ప్రకటనతో అభ్యర్థుల ఉత్కంఠకు తెరపడింది. మరోవైపు ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్) ఫలితాలను మార్చి 14నే విడుదల చేయాల్సి ఉండగా ఇంతవరకు విడుదల చేయలేదు. ఈసీ నిర్ణయం మేరకు కోడ్ ముగిసే వరకు టెట్ ఫలితాల కోసం ఎదురు చూడాల్సిందే. దాదాపు ఐదేళ్ల పాటు కాలయాపన చేసిన వైకాపా సర్కార్ కేవలం ఎన్నికలకు కొన్ని నెలల ముందు హడావుడిగా టెట్, డీఎస్సీ నోటిఫికేషన్లు ఇవ్వడంతో అభ్యర్థులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ప్రిపేర్ కావడానికి కూడా తగిన సమయం కూడా ఇవ్వకుండా తొలుత డీఎస్సీ షెడ్యూల్ రూపొందించగా.. ప్రభుత్వ తీరును తీవ్రంగా ఆక్షేపిస్తూ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలతో రీషెడ్యూల్ చేసిన విషయం తెలిసిందే. ఉపాధ్యాయ ఉద్యోగ నియామకాలను రాజకీయ లబ్ది కోసం వాడుకోవాలన్న ఏకైక లక్ష్యంతోనే కేవలం ఎన్నికలకు ముందు హడావుడిగా ప్రణాళిక లేని రీతిలో నోటిఫికేషన్లు ఇవ్వడంతో తాము ఇలాంటి గందరగోళానికి గురికావాల్సి వచ్చిందంటూ పలువురు అభ్యర్థులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

# వైసిపిలో చేరిన జనసేన నేత

**పితాని బాలకృష్ణకు కండువా కప్పిన జగన్**

**అనంతపురం, మార్చి30 (పీపుల్స్ మోటివేషన్) :**

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం అసెంబ్లీ నియోజకవర్గం జనసేన కో-ఆర్డినేటర్‌గా ఉన్న పితాని బాలకృష్ణ.. సీఎం జగన్ సమక్షంలో వైసీపీలో చేరారు. సీఎం జగన్ ఆయనకు వైసీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పితాని బాలకృష్ణతో పాటు పలువురు జనసేన నేతలు వైసీపీలో చేరారు. కాగా, 2014 నుంచి 2019 వరకు ముమ్మిడివరం వైసీపీ కోఆర్డినేటర్‌గా పితాని బాలకష్ణ ఉన్నారు. అయితే, 2019లో పితానికి వైసీపీ టికెట్ నిరాకరించడంతో.. ఆ పార్టీకి గుడ్‌బై చెప్పిన బాలకృష్ణ.. ఆ వెంటనే జనసేన పార్టీలో చేరారు.. గత ఎన్నికల్లో జనసేన తరపున ముమ్మిడివరం అసెంబ్లీ స్థానం నుంచి బరిలోకి దిగినా విజయం సాధించలేకపోయారు. అయితే, ఇప్పుడు జనసేన సీటు నిరాకరించడంతో తిరిగి వైసిపిలో చేరారు.

# దిగ్విజయంగా మేమంతా సిద్ధం యాత్ర













- **నాలుగోరోజు కర్నూలు జిల్లాలో పర్యటన**
- **ప్రజలతో నేరుగా ముచ్చటించిన సిఎం జగన్**
- **పెన్షన్లు ఎక్కడా లేని విధంగా ఇస్తున్నామని వెల్లడి**

**కర్నూలు, మార్చి30 (పీపుల్స్ మోటివేషన్) :**

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టి న 'మేమంతా సిద్ధం' బస్సు యాత్ర దిగ్విజయంగా కొనసాగుతోంది. నాలుగో రోజు యాత్రలో భాగంగా కర్నూలు జిల్లా తుగ్గలి, రాతన గ్రామ ప్రజలతో ముఖ్యమంత్రి జగన్ ముచ్చటించారు. ప్రభుత్వం అమలు చేసిన పథకాలను వివరించారు. అలాగే లబ్దిదారులతో ముచ్చటించి వారి అభిప్రాయాలను, సూచనలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ...ఫించన్ కోసం రెండు మూడు రోజులు బయట ఉండేవాళ్లం. గతంలో మా వికలాంగుల్లోనే వైకల్యానికి పర్సెంటేజ్ ప్రకారం తేడా చూపించేవాళ్లు. జగనన్న వచ్చాక ఆ తేడా లేకుండా మూడువేల పెన్షన్ ఇస్తున్నారు. అందుకు మీకు ధన్యవాదాలు అని అన్నారు. మన ప్రభుత్వం రాకమునుపు ఐదేళ్ల చంద్రబాబు పాలనలో 4సం.ల 10 నెలలు పెన్షన్ - రూ.1000. మీ బిడ్డ హయాంలో పెన్షన్ రూ.2 వేల నుండి రూ.3వేలకు పెంచుకుంటూ వెళ్లాం. దేశం మొత్తంలోనే మూడు వేల పెన్షన్ ఇస్తున్న రాష్ట్రం దేశంలోనే ఇంకొక్కటి లేదు. మన రాష్ట్రంలో పెన్షన్ల కోసం ఖర్చు చేస్తున్నది సంవత్సరానికి 24,000 కోట్ల రూపాయిలు. మన తర్వాత మిగతా రాష్ట్రాలు అంటూ జగన్ వివరించారు. రెండో స్థానంలో తెలంగాణా 12వేల కోట్లు, మూడు, నాలుగు స్థానాల్లో 8వేల కోట్లు, 6 వేల కోట్లు, 4వేల కోట్లు, పెన్షన్ చూస్తే రూ.500, పక్కన ఒడిస్సాలో, ఉత్తర ప్రదేశ్ లో కూడా కేవలం రూ.500. ఒక్క మన ప్రభుత్వంలోనే అవ్వాతాతలు, వితంతువులైన అక్కచెల్లెమ్మల మీద ప్రేమ, అభిమానం చూపిస్తూ 66లక్షల మందికి పెన్షన్ ఇస్తున్నాం. గతంలో రాష్ట్రంలో పెన్షన్ల సంఖ్య 33 లక్షలు మాత్రమే. మనం ఇస్తున్న 66 లక్షల పెన్షన్లలో 45 లక్షలు నా అక్కచెల్లెమ్మలు, నా అవ్వాతాతలే. ఇది గుర్తించమని కోరుతున్నాను అని సీఎం వైఎస్ జగన్ అన్నారు. ఈ సందర్భంగా ఓ వికాలాంగుడు మాట్లాడుతూ..మీ ఓదార్పు యాత్ర మొదలు నేటి మేమంతా సిద్ధం యాత్ర వరకూ 100 కార్యక్రమాల్లో నే పాల్గొన్నాను అన్నా. పోలీసులు అడ్డుపడ్డా సరే ఆగలేదు. నాకు కళ్లు లేవు అయినా నీ కళ్లతోనే నేను చూస్తున్నాను అని భావిస్తున్నాను. ఒక్కసారి నిన్ను తాకాలని ఆశపడుతున్నాను. ఇక మా నియోజకవర్గం శింగనమలకు ఓ టిప్పర్ డ్రైవర్‌ను అభ్యర్థిగా పెట్టారని చంద్రబాబు అంటున్నాడు. టిప్పర్ వచ్చి గుద్దితే సైకిల్ ఉంటుందా? అని అడుగుతున్నాను. వైయస్సార్ కాంగ్రెస్ నుంచి పోటీ చేస్తున్న టిప్పర్ డ్రైవర్‌కి చంద్రబాబు భయపడుతున్నాడు అంటే మా వీరాంజనేయులు గెలుపు ఖాయం అయినట్టే అని చెబుతున్నా. నాకు కనిపించదు. కానీ బాబుకు కనిపిస్తుంది కదా.,.. చంద్రబాబూ...నువు చూడు.... రేపు శింగనమలలో జూన్ 4వ తారీకున గెలిచి, జెండా ఎగరేసి, జగనన్నకు నేనే స్వయంగా స్వాగతం పలుకుతాను అన్నాడు. అన్నా నేను ట్రాన్స్ కోలో పనిచేసేవాడిని. ఒక ప్రమాదంలో పైనుంచి పడి నడుం విరిగింది. డ్రోన్ సభలో నన్ను పిలిచి మీరు ఐదు లక్షలు సహాయం అందించారు. మా నాన్నకు 3వేలు పెన్షన్ అందిస్తున్నారు. మీ మేలు మరిచిపోలేను. మిమ్మల్ని చూసేందుకే నా కుటుంబం అంతా ఇక్కడకు ఉదయం 6 గంటలకే వచ్చి ఎదురు చూస్తున్నా అని మరొకరు అన్నారు. రెండేళ్ల క్రితం మా నాన్నగారికి రెండు కిడ్నీల్ ఫెయిల్ అయ్యాయి. డయాలసిస్ చేయాలని చెప్పారు. నంద్యాల, కర్నూల్ లో పెద్ద హాస్పటల్ అనడంతో గౌరీగోపాల్ హాస్పటల్ లో డయాలసిస్ చేయించుకోమన్నారు. ఆ ఆసుపత్రి పేరు ఎందుకు చెబుతున్నామంటే ఎంతో డబ్బు ఉంటేనో, బాగా పెద్దవాళ్లు అయితేనో మాత్రమే అక్కడ వైద్యం చేయించుకోగలరు అంటారు. అలాంటి ఆసుపత్రిలో మా నాన్నకు డయాలసిస్ జరిగింది. అది ఆరోగ్యశ్రీ వల్లే సాధ్యం అయ్యింది. దాని తర్వాత మా నాన్నకు కిడ్నీ మార్పిడి చికిత్సను కూడా ఆరోగ్యశ్రీ ద్వారా ఒక్కరూపాయి ఖర్చు లేకుండా చేయించుకోగలిగాం. ఆరోగ్య శ్రీ తరఫున అధికారులు మాకు వెన్నంటి ఉండి ఎంతో సాయం చేసారు. మీరు మా ఇంటి పెద్దగా మాకు అన్నీ చేసారు. అందుకే మిమ్మలన్నే మా పెద్దన్నగా భావిస్తున్నాను అని జనార్థన్ రెడ్డి అనే వ్యక్తి అన్నాడు. జగనన్నా మేము రైతులం. నీవు ఇస్తున్న రైతు భరోసా డబ్బును విత్తనాలకు, ఎరువులకు ఉపయోగించుకుంటున్నాం. ఇంటిపట్టా ద్వారా సొంత ఇంటి కల నెరవేరింది. మా పిల్లల చదువుల కోసం అమ్మఒడి ఇస్తున్నారు. ప్రజల గుండెల్లో నమ్మకం, ధైర్యం మీరు. ఆ నమ్మకం, ధైర్యాన్ని మేము ఎప్పటికీ కోల్పోము. మిమ్మల్ని గెలిపించుకోవాడానికి మేమంతా సిద్ధం అన్నా అంటూ ఓ మహిళారైతు తెలిపారు. ఇలా ప్రతి ఒక్కరూ తమ అందుకున్న సాయం గురించి వివరించారు. జగన్ చేస్తున్న మేలును మరవలేమని అన్నారు. ఇకపోతే ప్రతి మండలానికీ రెండు జూనియర్ కాలేజీలు పెట్టబోతున్నామని, అందులో ఒకటి ప్రత్యేకంగా ఆడపిల్లలకోసమే పెడుతున్నామని సిఎం జగన్ తెలిపారు. ప్రతి మండలంలో ఉన్న రెండు హైస్కూల్ ను జూనియర్ కాలేజీలుగా అప్ గ్రేడ్ చేస్తున్నట్టు తెలియజేసారు. ఇదంతా నాడు నేడు ద్వారా దశలవారీగా జరుగుతుందని మీ పిల్లలను ఇంటర్ వరకూ మీ మండలంలోనే చదివించుకోవచ్చని సిఎం జగన్ భరోసా ఇచ్చారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation
ఆదివారం । మార్చి । 31 । 2024



# ఎపిలో అవినీతి పాలనను అంతమొందించాలి

- అందుకే పార్లమెంట్ ఎన్నికల్లో పోటీలోకి దిగా
- కూటమి అభ్యర్థుల గెలుపునకు కృషి చేస్తా
- రాజంపేట బిజెపి అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డి

**చిత్తూరు, మార్చి30 (పీపుల్స్ మోటివేషన్) :**

రాజంపేట పార్లమెంట్ పరిదిలో ఎంపితో పాటు, కూటమి అభ్యర్థుల గెలుపునకు కృషి చేస్తానని ఉమ్మడి ఎపి మాజీ సిఎం,బీజేపీ నేత కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఎక్కడ ఎవరు పోటీ చేయాలన్నది టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి నిర్ణయించిందని కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. రాజంపేట పార్లమెంట్ స్థానంతోపాటు దాని పరిధిలోని ఎమ్మెల్యే సీట్లు గెలుచుకోవడానికి అందరం కలిసికట్టుగా పని చేస్తామని చెప్పారు. రాజంపేట ఎంపీతోపాటు పార్లమెంట్ పరిధిలోని కూటమి ఎమ్మెల్యేందరం ఘనవిజయం సాధిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ క్రమంలో కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. రాజంపేట పార్లమెంట్ సెగ్మెంట్లో ఐదేళ్లలో ఏం జరిగిందో నా కంటే మీకే బాగా తెలుసు. 2014 తర్వాత మళ్లీ నేను ఎన్నికల్లో పోటీ చేయడానికి ప్రధాన కారణం అవినీతిని మట్టి కరిపించడానికని అన్నారు. నరేంద్ర మోదీ 10 సంవత్సరాలు ప్రధానిగా, 12 సంవత్సరాలు గుజరాత్ సీఎం మచ్చలేని నేతగా ఎదిగారని అన్నారు. ప్రజల కోసం ఏ రోజు కూడా సెలవు తీసుకోకుండా దేశం కోసం దేశ ప్రజల కోసం కృషి చేస్తున్న శ్రమజీవి. ప్రపంచ దేశాల్లో గర్వించదగ్గ వ్యక్తి మోదీ. ఐదు ఇస్లామిక్ దేశాలలో ప్రతిష్టాత్మకమైన పురస్కారాలు అందుకున్న వ్యక్తి మోదీ. విభజనతో ఆంధ్రప్రదేశ్‌కు నష్టం జరుగుతుందని మోదీ ముందే చెప్పారు. గత ఐదు సంవత్సరాల నుంచి ఏపీ ఆర్థికంగా పూర్తిగా దివాలా తీసింది. ప్రతి నెల ఆర్బీఐ, కేంద్రం నుంచి అప్పు తీసుకోకపోతే రాష్ట్రంలో జీతాలు ఇచ్చే పరిస్థితి లేదు. ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్లడం కోసం మేము కలిశాం. రాజంపేట పార్లమెంట్ పరిధిలోని 7 నియోజకవర్గాల్లో గల ప్రజలు మాకు పూర్తి మద్దతు ఇవ్వాలి. పెద్దిరెడ్డి కుటుంబం ఒక చిన్న కాంట్రాక్టర్‌గా ప్రారంభమై ప్రభుత్వం, రాజకీయాల్లో ఉంటూ... ప్రభుత్వాన్ని మోసం చేస్తూ డబ్బులు సంపాదిస్తున్నారు. 2019 నుంచి పాలు, మామిడిపండు వ్యాపారంతో ప్రజల నోరుకొట్టారు. ఇసుక, మద్యం, గనులు, భూములు కొల్లగొట్టి దోచేశారు. అడ్డు వచ్చిన వారిపై దొంగ పోలీసు కేసులు పెట్టి దౌర్జన్యకరమైన వాతావరణం సృష్టించారు. తిరుపతి ఉప ఎన్నిక సమయంలో 35 వేల దొంగ ఓటర్ కార్డులు సృష్టించారు. ప్రజా ప్రతినిధులు ఏమి చేయకూడదో అదే చేశారు. దీంతో కలెక్టర్లు పోలీసు అధికారులు సస్పెండ్ అయ్యారు. ఎలక్షన్ కమిషన్ సీబీఐతో విచారణ జరిపించాలి. తీవ్రమైన చర్యలు తీసుకోవాలి. ఎన్నికల్లో పోటీ చేయకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలి. తిరుపతి సంఘటన ఎలక్షన్ కమిషన్‌కు చాలెంజ్ చేసే అంశం. దీనిపై ఎలక్షన్ కమిషన్ ఒక నిఘా పెట్టాలి. ఓటర్లకు సెక్యూరిటీ కల్పించి స్వేచ్ఛగా ఓటు వేసుకునే అవకాశం కల్పించాలి. ప్రస్తుత రాజకీయల్లోని అవినీతి చూసి ప్రత్యక్ష ఎన్నికల్లో మళ్లీ పోటీ చేస్తున్నాను. అధికారంలోకి కచ్చితంగా వస్తాం. కేంద్రంలో మోదీ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తుందని కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు.

# వడ్ల దొంగల ముఠాలో పట్టుకున్న పెబ్బేర్ ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి






**పెబ్బేరు, మార్చి 30 (పీపుల్స్ మోటివేషన్):-**

వనపర్తి జిల్లా పీఎస్ పరిధిలో వడ్ల దొంగతనం చేసిన నలుగురిని పట్టుకోవడం జరిగింది. శనివారం ఉదయం పెబ్బేరు ఎస్సై, పోలీసులతో కలిసి, పెబ్బేరుబైపాస్, దగ్గర వెహికల్ చెకింగ్ చేస్తుండగా అనుమానంతో అశోక లేలాండ్ వెహికల్ ఆపి వాళ్లతో మాట్లాడుతుండగా అనుమానంగా వివాహ రించడం పట్ల వారిని తీసుకొని స్టేషన్ కు రావడం జరిగింది. కోయ ప్రణ్యరెడ్డి, రాయల్ రాజు, ఎండి సమీర్ ఎండి యాసిన్ వారిని వారిని ప్రశ్నించగా దొంగతన విషయాలు బయటపడడం జరిగింది. అలాగే పెబ్బేరు మండల పరిధిలో గుమ్మడం దగ్గర బునాదిపురం పెబ్బేరులో అదేవిధంగా చిన్నంబాయి వీపనగండ్ల శ్రీరంగాపూర్ కొత్తకోట ప్రాంతాలలో రైతుల కల్లాల దగ్గర వడ్ల దొంగతనం చేశారని ఒప్పుకోవడం, వాళ్లు వడ్ల దొంగతనం చేసి వేరే దూర ప్రాంతాల కెళ్ళి అమ్ముకోవడం జరుగుతుంది. వారి దగ్గర నుండి రూ.3,40,000/- రికవరీ చేశామని అలాగే రైతులకు వారి వారి పేర్లు తెలుసుకొని ఇవ్వడం జరుగుతుంది. వారిపై కేసు నమోదు చేసి చేశామని ఎస్సై, తెలిపారు

# నియోజకవర్గం అభివృద్దే మన లక్ష్యం

- పార్టీ మారినా ఫరవాలేదన్న కార్యకర్తలు
- కాంగ్రెస్‌లో చేరికపై అనుయాయులతో కడియం చర్చ
- కావ్యను ఆశీర్వదించాలని కార్యకర్తలకు వినతి
- పార్టీలో సమన్వయ లోపం ఉందన్న కావ్య
- పార్టీ శ్రేణులు ఎవ్వరూ సహకరించలేదని ఆరోపణ

**హైదరాబాద్, మార్చి30 (పీపుల్స్ మోటివేషన్) :**

భారాస నేతలు అయోమయంలో ఉన్నారని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఆ పార్టీని వీడేందుకు సిద్ధమైన ఆయన తదుపరి కార్యాచరణపై దృష్టి సారించారు. కాంగ్రెస్ ఆహ్వానం నేపథ్యంలో ఆ పార్టీలో చేరేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈమేరకు కుమార్తె కావ్యతో కలిసి మంత్రుల నివాస ప్రాంగణంలో తన అనుచరులతో సమావేశమయ్యారు. కాంగ్రెస్ నేతలు తనను పార్టీలోకి ఆహ్వానించారని, రెండ్రోజుల్లో నిర్ణయం ప్రకటిస్తానని చెప్పినట్లు తెలిపారు. కడియం ఏ నిర్ణయం తీసుకున్నా మద్దతిస్తామని ఆయన అనుచరులు తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా భారాస బలహీనపడిందన్న కడియం.. పార్టీ నేతల నుంచి సహకారం లభించలేదని తెలిపారు. ఓడిపోయే పార్టీ నుంచి పోటీ వద్దని కావ్య అనుకున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ నుంచి పోటీ చేయమని పిలుపు వచ్చిందని, అందరి అభిప్రాయం మేరకు నిర్ణయం ఉంటుందన్నారు. ఆరూరి రమేష్ వద్దంటేనే కావ్యకు టికెట్ ఇచ్చారని చెప్పారు. తనను విమర్శించే నైతిక హక్కు ఎవరికీ లేదన్న ఆయన.. కావ్యను నిండు మనసుతో ఆశీర్వదించాలని కోరారు. ఈమేరకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి కీలక ప్రకటన చేశారు. స్టేషన్ ఘన్‌పూర్ కార్యకర్తలతో కడియం శ్రీహరి శనివారం నాడు సమావేశం అయ్యారు. పార్టీ మారుదామా వద్దా అని కార్యకర్తలను కడియం అడిగారు. బీఆర్ఎస్ పార్టీలోనే ఉంటే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకోలేమని కడియంకు కార్యకర్తలు చెప్పారు. మీరు ఏ నిర్ణయం తీసుకున్నా మీ వెంటే ఉంటామని ఏక వాక్య తీర్మానాన్ని కడియం శ్రీహరి అనుచరులు చేశారు. అయితే కార్యకర్తల నిర్ణయాన్ని బట్టి తాను నడుస్తానని కడియం తెలిపారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ.. తాను పార్టీ మారుతున్నానంటే బీఆర్ఎస్ పార్టీకి భయమెందుకని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నేతలు పసునూరి దయాకర్, ఆరూరి రమేష్ పార్టీ మారితే లేని అభ్యంతరం తన విషయంలో ఎందుకని నిలదీశారు. తన రాజకీయ జీవితంలో ఒక్క అవినీతి ఆరోపణ లేదని చెప్పారు. తనపై ఒక్క పెట్టి కేసు కూడా లేదన్నారు. తన కుమార్తె కడియం కావ్యకు ఎంపీ టిక్కెట్ ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని తెలిపారు. ఉద్యమ కారులకు బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ చేసిందేమీ లేదన్నారు. తనకు వచ్చిన అవకాశాన్ని నియోజకవర్గ అభివృద్ధి కోసం ఉపయోగిస్తానని తెలిపారు. జిల్లాల్లో పక్క నియోజకవర్గాల్లో అభివృద్ధి జరిగిందని.. ఒక్క స్టేషన్ ఘన్‌పూర్ మాత్రమే వెనుకపడిందని కడియం శ్రీహరి అన్నారు. అలాగే బీఆర్ఎస్‌పై కడియం కావ్య తీవ్ర విమర్శలు చేశారు. బీఆర్ఎస్ నేతలు దందాలు ఎక్కువ చేస్తుంటారని ఆరోపించారు. పార్టీ మారక ముందే తమపై విమర్శలు చేస్తున్నారన్నారు. రాజయ్య ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు తాము ప్రతిపక్షంలో ఉన్నట్లుండేదని చెప్పారు. ఇప్పుడు కూడా అధికారులు తమ మాట వినడం లేదని కావ్య తెలిపారు. ఎన్ని రోజులు ఈ పరిస్థితి అని కడియం శ్రీహరి ఆలోచించారని పేర్కొన్నారు. అందుకే కడియం శ్రీహరి సమక్షంలోనే బీఆర్ఎస్‌పై కావ్య విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ నుంచి వచ్చిన ఆహ్వానంపై సమాలోచనలు జరిపామని తెలిపారు. గత కొంతకాలంగా పార్టీలో నాయకుల మధ్య వచ్చిన విభేదాల కారణంగానే తాము పార్టీ వీడేందుకు సిద్ధమైనట్లు ప్రకటించారు. బీఆర్ఎస్ నుంచి పోటీ చేస్తే తనను గెలిపించే వాతావరణం ఇక్కడ లేదని అయినా పార్టీ టికెట్ ఇస్తే పోటీ చేసేందుకు సిద్ధపడినట్లు పేర్కొన్నారు. తమకు ఎవరూ మద్దతు ఇచ్చే పరిస్థితులు లేని కారణంగానే పోటీ నుంచి తప్పుకున్నట్లు వివరించారు. ఈ విభేదాలు, నాయకుల మధ్య సమన్వయ లోపమే బీఆర్ఎస్ ప్రతిష్ఠను దిగజారుస్తోందని తెలిపారు. తమ నియోజకవర్గాన్నికి ఈ మధ్య కాలంలోనే మాజీ మంత్రి హరీష్ రావు వచ్చినటప్పుడు కూడా సమన్వయ లోపం కొట్టొచ్చినట్లు కనిపించిందన్నారు.

## దేశంలో బిజెపి రాజ్యాంగం నడుస్తోంది

- కాంగ్రెస్‌కు నిధులు లేకుండా ఐటి నోటీసులు
- మీడియా సమావేశంలో షర్మిల ఆగ్రహం

**విజయవాడ, మార్చి30 (పీపుల్స్ మోటివేషన్) :**

దేశంలో భారత రాజ్యాంగం నడవలేదని.. బీజేపీ రాజ్యాంగం నడుస్తోందని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. శనివారం ఆమె విజయవాడ ఆంధ్రరత్న భవన్ లో ఆమె మీడియాతో మాట్లాడుతూ.. దేశంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీకి ఓటమి భయం పట్టుకుందని చెప్పారు. అందుకే కాంగ్రెస్ పార్టీ బలపడకూదని, కాంగ్రెస్ దగ్గర ఒక్క రూపాయి కూడా ఉండకూడదని కోరుకుంటోందన్నారు. అందుకే కాంగ్రెస్ పార్టీపై ఐటీ దాడి చేయించిందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అంటే బీజేపీకి ఎందుకంత భయమని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలు, అధికారులు బీజేపీ తొత్తులుగా పని చేస్తున్నారని ఆరోపిచారు. ఏపీకి బీజేపీ ఏమీ చేయకపోయినా.. చంద్రబాబు ఎందుకు పొత్తు పెట్టుకున్నారని విమర్శించారు.. ప్రత్యేక హోదా కోసం సీఎం జగన్ ఎందుకు కృషి చేయలేదని, దీనిపై ప్రజలకు సమాధానం చెప్పాలని ఆమె నిలదీశారు. ఈ క్రమంలో స్థానిక ఇన్‌కమ్ ట్యాక్స్ కార్యాలయం ఎదుట ధర్నాకు కాంగ్రెస్ పార్టీ పిలుపు ఇచ్చింది. ఆంధ్రరత్న భవన్ నుంచి వైయస్ షర్మిలతోపాటు ఇతర నేతలు బయలుదేరేందుకు సిద్ధమయ్యారు. దీంతో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద భారీగా పోలీసులను మోహరించారు. ఇరు వైపులా మార్గాలను బారికేడ్లతో మూసి వేశారు. అయితే బయటకు వస్తే.. వైయస్ షర్మిలను అరెస్టు చేసేందుకు పోలీసులు సిద్దంగా ఉన్నారు. దీంతో ఆంధ్రరత్న భవన్ వద్ద తీవ్ర ఉద్రికత్త నెలకొంది. కాంగ్రెస్ పార్టీకి బకాయిలు ఉన్నాయంటూ మోడి బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తున్నారంటూ కాంగ్రెస్ నేతల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆ క్రమంలో ఏపీ కాంగ్రెస్ పార్టీ నేతలు ఇన్‌కమ్ ట్యాక్స్ కార్యాలయం వద్ద ధర్నాకు పిలుపు ఇచ్చారు. మరోవైపు కాంగ్రెస్ పార్టీ అధికారంలో రాగానే 9 గ్యారెంటీలు అమలు చేస్తామని చీఫ్ వైఎస్ షర్మిల రెడ్డి ప్రకటించారు. గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. 9 గ్యారెంటీలకు సంబంధించిన కరపత్రం, డోర్ స్టిక్కర్‌ను ఈ సందర్భంగా ఆమె ఆవిష్కరించారు. కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసేందుకు 15 వందల అప్లికేషన్లు వచ్చాయని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న వారిపై సర్వే చేసి, రాష్ట్ర నాయకుల అభిప్రాయాలు తీసుకొని ఎంపిక చేస్తున్నామని పేర్కొన్నారు.

## వలంటీర్లపై కేంద్ర ఎన్నికల సంఘం ఆంక్షలు

- ఎలాంటి ఆర్థిక కార్యక్రమాలు చేపట్టరాదని ఆదేశాలు
- ఫోన్లు, ట్యాబులు అప్పగించాలని హుకుం

**అమరావతి, మార్చి30 (పీపుల్స్ మోటివేషన్) :**

ఏపీలో వాలంటీర్లపై కేంద్ర ఎన్నికల సంఘం ఆంక్షలు విధించింది. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు, లోక్ సభ ఎన్నికల కారణంగా పింఛన్ల పంపిణీ నుంచి వాలంటీర్లను పక్కన పెట్టాలని ఏపీ ఎన్నికల ప్రధాన అధికారి ముకేశ్ కుమార్ మీనా ఆదేశించారు. పింఛన్ మాత్రమే కాదు, ఎలాంటి సంక్షేమ పథకాలకు వాలంటీర్ల ద్వారా నగదు పంపిణీ చేయించవద్దని ఈసీ ఆదేశించింది. హైకోర్టు ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నామని ఈసీ తెలిపింది. ఏపీలో ఎన్నికల కోడ్ ముగిసేవరకు వాలంటీర్లకు ఇచ్చిన ట్యాబ్, మొబైల్ డిపాజిట్ చేయాలని తమ ఆదేశాలలో ఈసీ స్పష్టం చేసింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. పింఛన్ సహా ఇతర సంక్షేమ పథకాల నగదును ఆన్‌లైన్ ద్వారా నేరుగా లబ్దిదారుల ఖాతాల్లో జమ చేయాలని సూచించారు. లేకపోతే రెగ్యూలర్ ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా నగదు పంపిణీకి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని తన ఆదేశాలలో ఈసీ పేర్కొంది. మార్చి 16న సీఈసీ రాజీవ్ కుమార్ సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ విడుదల చేశారు. అదే సమయం నుంచి దేశ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందన్నారు. ఏప్రిల్ 18న ఏపీ అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. నాలుదో దశలో మే 13న ఏపీలో ఎన్నికలు నిర్వహించి, జూన్ 4వ తేదీన ఓట్లు లెక్కించి విజేతలను ప్రకటిస్తారు. పీలో ఎన్నికల కోడ్ అమల్లో ఉందని, ఎవరైనా కార్యక్రమాలు నిర్వహించాలంటే అనుమతులు తీసుకోవాలని ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. సువిధా యాప్ (÷ూబీలతిటరజీ ం÷ఔ) ద్వారా అనుమతులు తీసుకోవాలని.. 392 ధరఖాస్తులు అందగా, వాటిలో 10 ఈసీ పరిధిలోనివి అని ఇటీవల ఆయన తెలిపారు. మిగతా కేసులు జిల్లా ఎన్నికల అధికారుల పరిధిలో ఉన్నాయి. ఎం.సి.సి (ఓఅఅ) ఉల్లంఘనకు సంబందించిన ఫిర్యాదులను సీ విజిల్ యాప్ (ఇuఎఉఎఐ జూ) ద్వారా నమోదు చేసుకున్న 100 నిమిషాల్లో చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇందుకు దాదాపు 1,173 ప్లయింగ్ స్వాడ్లు పనిచేస్తున్నాయని.. సీ విజిల్ యాప్ ద్వారా ఇప్పటివరకూ 1,307 ఫిర్యాదులు అందగా, వాటిలో 74 శాతం ఫిర్యాదులు పరిష్కరించినట్లు వెల్లడించారు. సి-విజిల్ పిర్యాధుల్లో 95 శాతం మేర పరిష్కరించే లక్ష్యంతో పనిచేస్తాం. ఈ యాప్ ను అందరూ వినియోగిస్తూ ఎం.సి.సి. ఉల్లంఘనలను నియంత్రించేందుకు సహకరించాలని రాష్ట్ర ప్రజలను ఆయన కోరారు.

## గ్రామాల్లో వ్యవసాయం నుంచి అన్నీ మార్పు

- మార్పు కొనసాగాలంటే వైసిపి గెలవాలి : సిఎం జగన్ ట్వీట్

**అమరావతి, మార్చి30 (పీపుల్స్ మోటివేషన్) :**

మన గ్రామంలో వ్యవసాయం మారింది.. వైద్యం మారింది.. స్కూళ్లు మారాయి. గతానికి భిన్నంగా అన్నీ మారుతున్నాయి అంటూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ట్వీట్ చేశారు. పేదోళ్ల బతుకులు మారాలంటే జరుగుతున్న ఈ మార్పులు కొనసాగడం చాలా అవసరం. ఈ ఎన్నికల్లో మనం వేసే ఓటు జరుగుతున్న ఈ మార్పుని కొనసాగించడం కోసం వేస్తున్నామని ప్రతి ఒక్కరూ ఆలోచన చేయండి అని సీఎం జగన్ పేర్కొన్నారు. మన గ్రామంలో వ్యవసాయం మారింది, వైద్యం మారింది, స్కూళ్లు మారాయి. గతానికి భిన్నంగా అన్నీ మారుతున్నాయి. పేదోళ్ల బతుకులు మారాలంటే జరుగుతున్న ఈ మార్పులు కొనసాగడం చాలా అవసరం. ఈ ఎన్నికల్లో మనం వేసే ఓటు జరుగుతున్న ఈ మార్పుని కొనసాగించడం కోసం వేస్తున్నామని ప్రతి ఒక్కరూ ఆలోచన చేయండి.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

## హనుమాన్ చిత్రం ఓ అద్భుతం

**ప్రశంసలు కురిపించిన పరుచూరి**

**పాలాభైరవి ప్రభావం కనిపించిందని వెల్లడి**

ఈ ఏడాది సంక్రాంతి బరిలో విజేతగా నిలిచి అద్భుతమైన వసూళ్లు సాధించిన 'హనుమాన్' చిత్రంపై రచయిత పరుచూరి గోపాలకృష్ణ ప్రశంసలు కురింపించారు. చిత్రంలో పాలాళభైరవి ప్రభావం ఉందని అన్నారు. ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో తేజ సజ్జా హీరోగా తెరకెక్కిన ఈ సినిమాలో ఓపెనింగ్ సన్నివేశంలోని ట్విస్ట్‌ను చివర్లో చూపించారని.. దాన్ని ఎవరూ ఊహించలేదన్నారు. 'హనుమాన్'ను చక్కగా తెరకెక్కించారు. ఆయన గొప్ప దైవభక్తుడు. అలాంటి ఆయన సాయంతోనే రాముడు.. సీతమ్మను లంక నుంచి విడిపించుకున్నాడు. ఈ సినిమా చూసేటప్పుడు పురాణాలన్నీ మన మనసులో మెదులుతూ ఉంటాయి. ఎన్టీఆర్ హీరోగా వచ్చిన 'పాతాళభైరవి' స్ఫూర్తి ఇందులో కొన్ని పాత్రల్లో కనిపించింది. ఆ సినిమా స్ఫూర్తితో రూపొందించిన హనుమంతుడి కథే 'హనుమాన్'. చిన్న పిల్లాడు పెద్ద విలన్‌లను పడగొట్టినట్లు చూపించడం బాగుండదు కాబట్టి ఆ అబ్బాయికి దైవశక్తి తోడున్నట్లు చూపించారు. 'పాతాళభైరవి' సినిమాను ఎన్టీఆర్‌తో తీయడానికి అందరూ భయపడ్డారు. కానీ, ఇప్పుడు 'హనుమాన్'ను తేజ సజ్జాతో తీసేందుకు ప్రశాంత్‌వర్మ భయపడలేదు. అతడి ధైర్యానికి హ్యాట్సాఫ్. తన స్క్రీన్‌ప్లేపై అంత నమ్మకం పెట్టుకున్నారు. ఓపెనింగ్‌లో హీరోను చిలిపి పనులు చేసే కుర్రాడిలా చూపించడం దర్శకుడి తెలివితేటలకు నిదర్శనం. ఒక సన్నివేశంలో హీరో తన చేతులతో కొండను ఎత్తుతాడు.. అప్పుడు గోవర్ధన గిరి ఎత్తిన శ్రీకృష్ణుడిలా కనిపిస్తాడు. కొండంత బలమున్న ఈ సినిమా కథను కూడా తేజసజ్జా తన భుజాలపై వేసుకున్నాడు. అతడిని ప్రశాంత్ వర్మ విజయంవైపు నడిపించారు. ఈ సినిమా క్రెడిట్స్ ఎక్కువ శాతం దర్శకుడికే వెళ్తాయి. పురాణాల్లోని పాత్రలన్నీ మన మనసుల్లో నిండిపోయాయి. వాటిని మనమంతా విశ్వసిస్తాం. ఆ విశ్వాసమే ప్రశాంత్ వర్మ 'హనుమాన్' తీయడానికి కారణమైంది. ఆయన్ని నమ్మిన నిర్మాతలను కూడా మెచ్చుకోవాలి. సినిమా విజయం అందులోని సన్నివేశాలపై ఆధారపడి ఉంటుంది. ఏ సీన్ తర్వాత ఏది రావాలనేది తెలిసి ఉండాలి. లేదంటే కష్టం. ఇందులోని ఎన్నో సన్నివేశాలను దర్శకుడు తెలివిగా ముగించారు. అక్కాతమ్ముళ్ల అనుబంధం కూడా అద్భుతం. అక్క పాత్రకు ఇచ్చిన ముగింపు నేను ఊహించలేదు. దేవుడి కోసం ఈ కథను చూపిస్తున్నాడు అనుకునే సమయానికి పగ, ప్రతీకారాలను చూపించారు. అలా చూపించడం డైరెక్టర్ తెలివితేటలే. చిన్న హీరోతో పెద్ద కథను నడిపిస్తున్నా అని ఆయన అనుక్షణం గుర్తుపెట్టుకున్నారు. చివరి అరగంట ఉత్కంఠభరితంగా ఉంది. ఈ సినిమా ఇప్పటికే వందల కోట్లు వసూళ్లు చేసింది. దీని గురించి పెద్దగా చెప్పాల్సిన అవసరం లేదు. ఒక్క మాటలో చెప్పాలంటే అద్భుతమైన సినిమా తీసి నేటి తరాన్ని ఆకర్షించారు' అని దర్శకనిర్మాతలకు శుభాకాంక్షలు తెలిపారు.






## సిందీప్ కిషన్ కొత్త మూవీ వైబ్



'ఊరుపేరు భైరవకోన' సినిమాతో ఈ ఏడాది హిట్ కొట్టాడు టాలీవుడ్ హీరో సందీప్ కిషన్. వి.ఐ.ఆనంద్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం ఫిబ్రవరి 16న విడుదలై రూ.40 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. అయితే ఈ సినిమా అనంతరం మరో క్రేజీ ప్రాజెక్ట్ అనౌన్స్ చేశాడు సందీప్. 'ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ', మిషన్ ఇంపాసిబుల్' లాంటి సూపర్ హిట్ సినిమాలు తీసిన స్వరుప్ ఆర్ఎస్‌జే దర్శకత్వంలో సినిమా చేయబోతున్నాడు. ఈ సినిమాకు వైబ్ అని టైటిల్ పెట్టాగా.. ఈ సినిమాకు సంబంధించిన ఫస్ట్ లుక్‌ను మేకర్స్ విడుదల చేశారు. వైబ్ ఫస్ట్ లుక్ గమనిస్తే.. ఫ్రెండ్షిప్ బ్యాక్‌గ్రౌండ్‌లో ఈ సినిమా రానున్నట్లు తెలుస్తుంది. మనం చాలా మందిని కలుస్తాము, కొంతమందిని ,మర్చిపోతాం, కొంతమందిని గుర్తుంచుకుంటాం, కొంతమంది కోసం మాత్రమే పోరాడతాం. కొంతమంది స్నేహితులు మాత్రం నీ కోసం ÷ట్ చేయడానికి రెడీగా ఉంటారు అంటూ ఈ పోస్టర్ కింద మేకర్స్ రాసుకోచ్చారు. ఇక ఈ సినిమాను మళ్ళీరావా, ఏజెంట్ సాయి శ్రీనివాస్ ఆత్రేయ, మసూద.. లాంటి బ్లాక్ బస్టర్ చిత్రాల నిర్మాత రాహుల్ యాదవ్ నక్కా నిర్మిస్తున్నాడు.

## నితిని పుట్టనరోజు సందర్భం

### వేణుశ్రీరామ్ దర్శకత్వంలో కొత్త సినిమా

హీరో నితిన్ పుట్టినరోజు సందర్భంగా అభిమానులతో పాటు సినీ ప్రముఖులు నితిన్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. అయితే నితిన్ బర్త్ డే సందర్భంగా తాను నటిస్తున్న కొత్త ప్రాజెక్ట్ నుంచి టైటిల్‌తో పాటు ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ సినిమా తమ్ముడు అనే టైటిల్‌తో వస్తుండగా.. ఈ చిత్రానికి 'వకీల్ సాబ్' ఫేమ్ వేణు శ్రీరామ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇక తాజాగా ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్ పోస్టర్, టైటిల్ లోగో విడుదలైంది. ఇక ఈ పోస్టర్‌లో నితిన్ మాస్ లుక్‌లో అదరగొడుతున్నాడు. ఇక ఈ పోస్టర్ గమనిస్తే.. నితిన్ బస్‌పై కూర్చొని సుబ్రమణ్య స్వామి ఆయుధం పట్టుకుని కనిపిస్తున్నాడు. ఇక నితిన్ గత చిత్రాలకు భిన్నంగా.. చాలా క్రియేటివ్‌గా ఇ పోస్టర్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. కాంతార, విరూపాక్ష చిత్రాల సంగీత దర్శకుడు అజనీష్ లోక్‌నాథ్ ఈ చిత్రానికి మ్యూజిక్ అందిస్తుండగా.. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌లో దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్నాడు.



## వేసవి ఆటవిడుపు

- **విదేశాలకు వెళ్లిన రామ్‌చరణ్**

తెలుగు చిత్ర పరిశ్రమకి కూడా వేసవి తాపం బాగా ఎక్కువైంది. అందుకే కథానాయకులు అందరూ ఈ వేసవి తాపం తట్టుకోవటానికి విదేశాలు విశ్రాంతి కోసం వెళుతున్నారు. ఇప్పుడు రామ్ చరణ్ కూడా అదే దారిలో విదేశాలకి తన స్పెషల్ విమానంలో బయలుదేరారు. ఇదే విషయాన్ని అతను తన చిత్రం ద్వారా చెప్పారు. తనకున్న ప్రత్యేక విమానంలో తన సీటుపై తన పెట్ డాగ్ కూర్చుని ఉంటే, రామ్ చరణ్ అదే సీటు అంచున కూర్చొని బయటకి చూస్తున్నారు ఆ చిత్రంలో. 27న పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న రామ్ చరణ్ ఆరోజు ఎంతో బిజీగా గడిపారు. అదేరోజు తెల్లవారుజామున తిరుపతి వెళ్లి వేంకటేశ్వరస్వామి సన్నిధిలో కుటుంబంతో సహా దర్శనం చేసుకొని అదే రోజు ఉదయం హైదరాబాదు చేరుకున్నారు. ఇక అక్కడ నుండి అభిమానులు రామ్ చరణ్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పడానికి విచ్చేస్తూనే వున్నారు.అంతకు ముందు రామ్ చరణ్, శంకర్ దర్శకత్వంలో వస్తున్న 'గేమ్ చేంజర్' సినిమా విశాఖపట్నంలో చిత్రీకరణలో పాల్గొన్నారు. ఇలా వరసగా తీరిక లేకుండా పని చేస్తూ ఇప్పుడు చిత్రీకరణకు కొంత విరామం ప్రకటించి విశ్రాంతి కోసమని విదేశాలకి పయనం అయ్యారు. రామ్ చరణ్ థాయిలాండ్ వెళుతున్నట్టుగా తెలిసింది. శంకర్ తో చేస్తున్న 'గేమ్ చేంజర్' సినిమా ఇప్పటికే బాగా ఆలస్యం అయిందని అంటున్నారు. దిల్ రాజు ఈ సినిమాకి నిర్మాత. అయితే రామ్ చరణ్ కొన్ని రోజులు విశ్రాంతి తీసుకొని తిరిగి వచ్చి ఆ సినిమా చిత్రీకరణ పూర్తయ్యేవరకు పాల్గొంటారని తెలిసింది. తరువాత రామ్ చరణ్ బుచ్చిబాబు సానా దర్శకత్వంలో చెయ్యవలసిన సినిమా చిత్రీకరణలో పాల్గొంటారు.

Printed, Published and Owned by M.RAMESH, H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh State, and Printing at PSR Printers, No.87-569, Beside, Chenchureddy Apartment, Madhava nagar,Kurnool - 518002 District, Andhrapradesh, Published from H.No. H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh, Editor : M.RAMESH, Mob : 8008622746,E-mail : peoplesmotivation22@gmail.com